Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

## సివిల్స్‌లో ఓబిసి అభ్యర్థులకు ర్యాంకులు

### -అభినందించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్

హైదరాబాద్,మార్చి7 : ఇటీవల విడుదలైన సివిల్ పరిక్షా ఫలితాల్లో తెలంగాణకు చెందిన 20 మంది అభ్యర్థులకు మంచి మార్కులు రావటం, అందులో 10 మంది అభ్యర్థులు ఓబీసీ వర్గానికి చెందినవారు కావడం ఎంతో సంతోషదాయకమని తెలంగాణ బీసీ కమిషన్ అభివర్ణించింది. బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి తెలంగాణ నుండి మంచి ర్యాంకులు సాధించిన20మంది అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

## హోలీ రంగుల తయారీ కర్మాగారంలో అగ్నిప్రమాదం

### – నలుగురు మహిళా కార్మకులు దుర్మరణం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

చండీఘడ్,మార్చి7 : హర్యానాలోని ఒక హోలీ రంగుల తయారీ కర్మాగారంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు మహిళా కార్మికులు మరణించగా 20 మంది గాయాలపాలయ్యారు. జింద్ జిల్లాలోని సఫిడాన్ నగరంలోగల భట్ కాలనీలో ఈ ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే కర్మాగారం అంతా వ్యాపించాయి. దట్టమైన పొగ కమ్మేసింది.

11 లో

సంపుటి: 16 | సంచిక: 289 | కరీంనగర్ | ఆదివారం 8 మార్చి 2026 | పేజీలు: 12 | వెల: 2.00



### శాంతియుత వాతావరణమే

# శ్రీరామరక్ష

- లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత
- 130 మంది మావోయిస్టులు లొంగుబాటు
- గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం

11 లో




### మహిళల రక్షణ సమాజం

# బాధ్యత

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం

11 లో

# ఆయుధాలను అప్పగించిన మావోలు

### లొంగిన వారికి హోదాను బట్టి నగదు ప్రోత్సాహకం





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205

11 లో

### 99 రోజుల్లో నిర్దేశించిన

# లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి7 : ప్రజాపాలన– ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఓాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు




మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను

11 లో

# రైతుబంధు ఇంకా ఎప్పడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒకటి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, మార్చి 7 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం

11 లో



### గవర్న్ జిష్ణుదేవ్ వర్మతో

# భట్టి భేటీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి7 : మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్‌వర్మని లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

# సైబరాబాద్ మహిళా పోలీసుల ప్రతిభ

- ప్రతిభ, అంకితభావంతో గుర్తింపు
- శాంతిభద్రతల పరిరక్షణలో తమదైన ముద్ర

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి7: అక్టోబర్ 21న నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, మహిళా పోలీస్ అధికారులు క్రమశిక్షణతో కూడిన పరేడ్‌లో పాల్గొని అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కవాతులో వారు ప్రదర్శించిన ఏకాగ్రత, సమన్వయం, వృత్తిపరమైన అంకితభావం పరేడ్‌కు మరింత గౌరవాన్ని చేకూర్చింది. నగరానికి విచ్చేసే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులకు ఇచ్చే 'గార్డ్ ఆఫ్ హానర్', వారి సమయపాలన మరియు బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు అద్దం పడుతోంది. కేవలం పగటి విధులతోనే పరిమితం కాకుండా, మహిళా



పోలీసులు రాత్రి సమయాల్లోనూ అత్యంత అప్రమత్తతతో సెంట్రీ విధులను నిర్వర్తిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని కీలక ప్రాంతాలు, కార్యాలయాల వద్ద నిరంతరం కాపలా కాస్తూ నగర భద్రతా వ్యవస్థలో తమవంతు కీలక పాత్ర పోషిస్తున్నారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు, హోం గార్డ్స్ వార్షికోత్సవం వంటి అధికారిక కార్యక్రమాల్లో మహిళా పోలీసులు వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తూ తమలోని సృజనాత్మకతను ప్రదర్శిస్తున్నారు. సభలను సమర్థవంతంగా నడిపిస్తూ, తమ వాగ్ధాటితో కార్యక్రమ నిర్వహణను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రతిష్టాత్మక

11 లో





# సింగరేణిలో అన్ని రంగాల్లో మహిళల కీలక భాగస్వామ్యం

## కన్నీటి నుంచి కష్టపడి స్థాయికి ఎదిగిన మహిళా కార్మికులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భూపాలపల్లి, మార్చి 7 : తెలంగాణకు నల్లబంగారం అందిస్తున్న సింగరేణి బొగ్గు గనుల అభివృద్ధిలో మహిళా కార్మికుల పాత్ర రోజురోజుకూ పెరుగుతోంది. మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికుల కష్టసుఖాలు, వారు ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాల్సినవిగా నిలుస్తున్నాయి. కన్నీటి నుంచి కష్టపడి ఎదిగి కుటుంబాలను నిలబెట్టిన మహిళా కార్మికుల జీవితం నిజమైన ప్రేరణగా నిలుస్తోంది. సింగరేణిలో మహిళలు కేవలం ఒక ఉద్యోగిగా మాత్రమే కాకుండా కుటుంబానికి ఆధారంగా నిలుస్తూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన అనేక మంది మహిళలు కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని జీవితాన్ని సవాలుగా స్వీకరించి ముందుకు సాగుతున్నారు. ఉపరితల గనులు, అండర్‌గ్రౌండ్ విభాగాలు, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్, వైద్య, పారిశుద్ధ్య, కార్యాలయ విభాగాలు వంటి అనేక రంగాల్లో మహిళలు సమర్థవంతంగా సేవలు అందిస్తూ ఉత్పత్తిలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారు. నల్లబొగ్గులో మెరిసే మహిళల శ్రమ తెలంగాణలో సింగరేణి అనగానే ముందుగా గుర్తొచ్చేది నల్లబంగారం. అయితే ఆ బొగ్గు గనుల వెనుక కేవలం పురుషుల శ్రమ మాత్రమే కాకుండా వేలాది మంది మహిళా కార్మికుల చెమట చుక్కలు కూడా దాగి ఉన్నాయి. బొగ్గు ధూళితో నిండిన వాతావరణంలోనూ వారు అహర్నిశలు కష్టపడుతూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారు. కఠినమైన పరిస్థితులు, ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ మహిళలు ధైర్యంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారు.

**కన్నీటి నుంచి కష్టపడే స్థాయికి:**

చాలా మంది మహిళా కార్మికుల జీవితం బాధలతోనే మొదలైంది. కుటుంబ పెద్ద మరణం లేదా అనారోగ్యం కారణంగా ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో వారి స్థానంలో ఉద్యోగంలో చేరిన మహిళలు కుటుంబ బాధ్యతలను స్వీకరించారు. అటు ఉద్యోగం, ఇటు కుటుంబం, పిల్లల భవిష్యత్తు అన్నీ తన భుజాలపై వేసుకుని జీవితం అనే పోరాటాన్ని ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. మొదట్లో గనుల వాతావరణం చూసి భయపడిన మహిళలు కూడా తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతూ స్థిరంగా ముందుకు సాగుతున్నారు.

**మహిళల హక్కుల కోసం పోరాటం:**

సింగరేణిలో పనిచేస్తున్న మహిళలు కేవలం తమ పనికే పరిమితం కాకుండా మహిళా కార్మికుల హక్కుల కోసం కూడా ముందుకు వస్తున్నారు. యూనియన్ సమావేశాల్లో పాల్గొని పని ప్రదేశాల్లో మహిళలకు అవసరమైన కనీస సౌకర్యాలు, భద్రతా పరికరాలు, మెరుగైన వాతావరణం కల్పించాలని యాజమాన్యాన్ని కోరుతూ పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కొంతమంది మహిళా కార్మికులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**అన్ని రంగాల్లో మహిళల ప్రతిభ:**

సింగరేణిలో మహిళల భాగస్వామ్యం రోజు రోజుకూ విస్తరిస్తోంది. స్పోర్ట్స్, రెస్క్యూ, సెక్యూరిటీ, సాంకేతిక విభాగాలు, కార్యనిర్వాహక విభాగాలు వంటి అనేక రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారు.

నల్లటి బొగ్గు ధూళితో నిండిన చేతులతోనే తమ పిల్లల భవిష్యత్తును వెలుగులమయం చేయాలనే లక్ష్యంతో వారు కష్టపడుతున్నారు. పిల్లలకు ఉన్నత విద్య అందించి మంచి స్థాయిలో నిలబెట్టాలని మహిళా కార్మికులు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. సింగరేణిలో పనిచేసే ప్రతి మహిళా కార్మికురాలి జీవితంలో ఒక అలుపెరగని పోరాటం దాగి ఉంటుంది. వారు బయటకు తీసేది కేవలం బొగ్గు మాత్రమే కాదు, తమ కుటుంబాల భవిష్యత్తుకు వెలుగులు నింపే ఆశలు కూడా. మహిళా దినోత్సవం సందర్భంగా వారి కృషి, త్యాగం, ధైర్యానికి సమాజం కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉంది.



# భూపాలపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

## - ముఖ్య అతిథిగా సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భూపాలపల్లి, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా భూపాలపల్లి మంజూర్ నగర్ లోని సింగరేణి ఇల్లందు క్లబ్ లో లేడీస్ క్లబ్ మహిళకు ఆటల పోటీలు నిర్వహించారు. సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్లలో పనిచేస్తున్న మహిళలకు శనివారం నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరైయి పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ పోటీలలో పాల్గొన్న వారందరికి ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతు లను ఈనెల 10న మంజూర్ నగర్ లోని ఇల్లందు క్లబ్ లో ఉదయం 09.30 గంటలకు నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమములో ముఖ్య అతిథులచే ఇవ్వబడుతాయని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్య క్రమములో అధిక సంఖ్యలో మహిళలు, మహిళలు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

## - ఆవాజ్ పట్టణ కార్యదర్శి ,సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 6 : భద్రాద్రి జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆవాజ్ పట్టణ కార్యదర్శి సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొ రేషన్ కన్వీనర్ జలాల్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండాకాలం ప్రారంభం అవడంతో ప్రారంభ దశలోనే విపరీతమైన ఎండలు పెరిగిపోతున్నాయని తెలిపారు. జిల్లా నుంచి వివిధ అవసరాల కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తుండడం మన అందరికీ తెలిసిందేనని, నేడు మంచినీళ్లు సైతం అమ్మకపు సర్కులాగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్ రెస్టారెంట్ హోటల్లో సైతం ఉచిత నీరు ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ బాటిల్లను ముందు పెట్టేస్తూ బలవం తంగా కొనుగోలు చేసేలా చేస్తున్నారని దాంతో జిల్లా కేంద్రానికి వచ్చే అనేకమంది ప్రజలు వివిధ అవసరాలు, బాధలు, సమస్యలతో తప్పని పరిస్థితుల్లో నీళ్లు కొనుగోలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ప్రజ లు బాగా సంచారం చేసే ప్రాంతాల్లో కార్పొరేషన్ అధికారులు చలివేంద్రాలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.గత పాలకుల లాగా కాకుండా చలివేంద్రాలు ఎండాకాలం పూర్తయ్యేలా నిత్యం నీళ్లు ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






# స్కౌట్స్ లో సేవా భావం, క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యం

## - సింగరేణి భూపాలపల్లి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి - భూపాలపల్లిలో ఘనంగా పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంప్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భూపాలపల్లి, మార్చి 7 : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. భారత్ స్కౌట్స్-సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియా సుభాష్ కాలనీ స్కౌట్స్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంప్ కార్యక్రమాన్ని శనివారం ఆయన పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, దేశంలో రాష్ట్రపతి అవార్డు పొందే అర్హత కలిగిన ఏకైక సంస్థ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అని పేర్కొన్నారు. ఆ అవార్డు సాధించడం గొప్ప గౌరవమని, అది కేవలం కష్టపడి, క్రమశిక్షణతో పనిచేసే వారికి మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు నిజాయితీ, మంచి అలవాట్లు, విద్యాబుద్ధులు పెంపొందించుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ పట్టుదలతో శ్రమిస్తే తప్పక విజయాన్ని సాధించగలరని సూచించారు. వివిధ ఏరియాల నుండి ఈ శిక్షణా శిబిరానికి హాజరైన విద్యార్థులను ఆయన అభినందించారు. భూపాలపల్లిలోని సింగరేణి పాఠశాలలతో పాటు ఇతర ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను కూడా స్కౌట్స్‌లో చేర్పించేందుకు ప్రోత్సహిస్తామని, ఇందుకు అవసరమైన సహాయ సహకారాలను సింగరేణి సంస్థ ద్వారా అందిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్కౌట్ డెన్‌లను జీఎం పరిశీలించి వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, పర్సనల్ ఆఫీసర్ పి.శ్రావణ్ కుమార్, శక్తి కుమార్ పోధర్ (ఎల్ఓసి), భూపాలపల్లి డిస్ట్రిక్ట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు, స్కౌట్స్, రోవర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించి, సాధికారత సాధించినప్పుడే

## - నిజమైన మహిళా దినోత్సవం
## - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, మార్చి 7 : మహిళలు అన్ని రంగాలలో రాణించి, సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. పురుషులు, స్త్రీల కంటే ముందు మనం మనుషులం, ఆడ,మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడేద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. మనందరికీ అమ్మే మొదటి దైవం, మానందరిని ముందుండి నడిపిస్తుందని తెలిపారు. పాత కాలంలో మహిళల పట్ల వివక్షత ఉండేదని, కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మారుతున్న నేటి కాలంలో అక్షరాస్యత టెక్నాలజీ పెరగడం ద్వారా ఈ వివక్ష తగ్గిందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులకు, ఉత్తమ మహిళా సిబ్బందికి, ఆటల పోటీలలో గెలుపొందిన మహళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, పిడి డీఆర్డీఏ శ్రీలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి, మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, అడిషనల్ పిడి సుభాషిణి, డీఎంహెచ్ఓ లలిత దేవి, రంగారెడ్డి టీజీవోస్ అసోసియేషన్, ప్రెసిడెంట్ డాక్టర్ రామారావు, శాంతి శ్రీ,, రేవతి, అలివేలు, మహేశ్వరి, బాలేశ్వరి, రాణి, జ్యోత్స్న, కలెక్టరేట్ మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు దరిచేరవు
## - జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం
## - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న
## - ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని డోర్నకల్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎంపీడీవో, తహసిల్దార్, మార్కెట్ పరిసరాలను ఆకస్మికంగా సందర్శించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, సరైన కారణం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మార్కెట్ పరిసరాలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రజల సౌకర్యార్థం సమస్యలను పరిష్కరించి మార్కెట్ విస్తరించి అందరికీ సౌకర్యవంతంగా ఉండాలని తెలిపారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందన్నారు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు,

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి విభాగానికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో అన్ని విభాగాలకు సంబంధించి పక్క ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని, క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు జరిగే వివరాలు అంశాలను తెలియపరచాలని కలెక్టర్ కోరారు,

ఈ కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ చైర్పర్సన్ కొండేటి రాజకుమారి, వైస్ చైర్ పర్సన్ మాదా లావణ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ తదితర వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రి లైబ్రరీలో మహిళా దినోత్సవం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 7 : భద్రాద్రి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం మహిళా దినోత్సవ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గ్రంథాలయ కార్యదర్శి కే.కరణ కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు నేడు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని, ఇంకా అన్ని రంగాలలోఉన్నత స్థానంలో ఉండాలని, అప్పుడే సమాజాభివృద్ధి కుటుంబ అభివృద్ధి జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇన్చార్జి ఎం. నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జీ.మణిమృదుల, గ్రంథ పాలకులు వాణి, రుక్మిణి, గీత, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ నెల 9న పాల్వంచలో అథ్లెటిక్స్ ఎంపికలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, మార్చి 7 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న పాల్వంచ, శ్రీనివాస కాలనీ, స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.మహీధర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 15న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు 60 మీటర్లు, 600 మీటర్లు అలాగే 20 సంవత్సరాలలోపు బాలబాలికలకు, స్త్రీ, పురుషులకు 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో పోటీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని క్రీడాకారులు ఈ నెల 9న ఉదయం 8 గంటలకు పాల్వంచలోని శ్రీనివాస్ కాలనీ గ్రౌండ్‌లో జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ వద్ద రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

## మహిళలకు వందనాలు !

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలిగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతా లలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుం ది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియ ట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయ గలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమా నంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే... ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీక గా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌర వించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్స వం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరం లోని రెడిమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచి వేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకు లు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవస రం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది. లింగ సమానత్వాన్ని జరుపు కుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు (పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపు కుంటా రు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞత లు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించి నట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటి నుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం

## మార్చి 8... అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగ స్వామ్యాన్ని పెంచడంతో పాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయలలో కొట్టు మిట్టా డుతునే ఉన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపద్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్నారు. 1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది.

భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యాంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది.

సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం - స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకునేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్- ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీరకంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ - మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376-బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది.




స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

**వ్యాసకర్త సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.**

# లైంగిక వేధింపులపై చట్ట పర చర్యలు

## మార్చి 8... మహిళా దినోత్సవం సందర్భంగా

పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం వారి ప్రాథమిక హక్కులను హరించ డమే. ఆయా సందర్భాలలో మహిళలు అన్యాయానికి, అసమానతలకు, గురవుతుండడం తరుచూ జరుగుతున్నదే. లింగసమానత్వం విషయంలో ఆశించిన స్థాయిలో సమాజంలో మార్పు రాకుండా ఉండడం చూస్తున్నదే. లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ పేరుతో జరిగే అనిష్టపూర్వక, ఆమోద యోగ్యం కాని లైంగిక ప్రవర్తనలు భారతదేశంలోనే కాక ప్రపంచ మంతటా అడ్డుకట్ట వేయలేక పోతుండడం పాత విషయమే. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నేరాల్లో అత్యధిక భాగం పురుషులు వల్ల మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలే. అయితే ఏ మహిళ గానీ, పురుషుడు గానీ తమ వ్యక్తిగత గౌరవానికి హోదాకూ భంగం కలిగించే అటువంటి ప్రవర్తననూ దానివల్ల వ్యక్తులకూ, సంస్థ లకూ, సమాజానికి జరిగే హానికర ప్రభావాలనూ సహించ వలసిన అవసరం లేకుండా ప్రపంచ దేశాలు పకడ్బందీ చర్యలు గైకొంటున్నాయి. అలాంటి ప్రవర్తనా ధోరణిని అణిచివేయ వలసిన అవసరాన్ని గుర్తించి అనేక దేశాలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులని నిషేధిస్తూ, వాటికి వ్యతిరేకంగా చట్టబద్ధమైన చర్యల్ని చేపట్టాయి. పని ప్రదేశాల్లో మహిళల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నిరోధం, నివారణ, పరిహారాలు) చట్టం, 2013ను ఆమోదించడం ద్వారా భారతదేశం కూడ మహిళలపై జరుగు తున్న లైంగిక వేధింపులపై చర్యలను బలోపేతం చేసింది.



పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారత దేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నించి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం. ఇది 2012 సెప్టెంబరు 3న లోక్‌సభ ఆమోదం పొందింది. తర్వాత రాజ్య సభలో 2013 ఫిబ్రవరి 26న ఆమోదం పొందింది. ఈ బిల్లు చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. మహిళల మీద పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. పని ప్రదేశాల్లోని లైంగిక వేధింపులకు వ్యతిరేక మైన ఫిర్యాదులకు పరిహా రం అందేలా చూస్తుంది. మతం, జాతి, కులం, లింగ భేదం, లేదా ఇతరముల ఆధారంగా జీవన హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను అరికట్టడానికి వీలు లేదని రాజ్యాం గం స్పష్టం చేస్తున్నది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుంది. అంతేకాక ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, హుందాగా జీవించే హక్కు, ఏ వృత్తి, ఉద్యోగం, వాణిజ్యం లేదా వ్యాపారం అయినా చేపట్టే హక్కులలోనే లైంగిక వేధింపులు లేని వాతావరణంలో పని చేసే హక్కు కూడా ఉంది.

లైంగిక వేధింపులనేవి మహిళలకు సమాన అవకాశాలకూ సమానత్వ ప్రాతిపదికను పొందేందుకు అడ్డంకు అవుతాయదన్న కారణంగా భారత ప్రభుత్వం ప్రత్యేకించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో నిబద్ధతను కన పరిచాయి. అలాగే మార్గదర్శ కాలను లేబర్ కమీషనర్లకు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలకు మార్గదర్శక సూత్రాలను రూపొందిం చడం జరిగింది. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరి హారాలు) చట్టం 2013, అమలులో భాగంగా, కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల్లోనూ, జిల్లా స్థాయిల్లోనూ, ఉద్యోగుల, పనివారల, మహిళా సంస్థల్లోనూ ఉపయో గించేం దుకు ఎప్పటికప్పుడు యీ చట్టంలోని మార్గదర్శక సూత్రాలను వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా మెరుగు పర్చు కోవచ్చునని నిర్ణయించడం జరిగింది.

ఒకే చోట పనిచేస్తున్న సమయంలో మగ, ఆడవాళ్ల, మధ్య స్నేహ పూర్వక బంధాలు ఏర్పడటం సర్వ సాధారణం.అయితే కొన్ని సందర్భాలలో వారి మధ్య సంభాషణలు, ప్రవర్తనలు శ్రుతి మించే అవకాశమూ ఉంటుంది. ఇద్దరికీ ఇబ్బంది లేనప్పుడు ఎలాంటి సమస్యా లేదు. పరస్పర అంగీకారం కొరవడి, మహిళ అభ్యంతరం చెప్పాక కూడా అవతలి వ్యక్తి అలానే వ్యవహరిస్తే అది లైంగిక వేధింపు కిందకే వస్తుంది.

వేధించే వ్యక్తి ఆఫీసులో తమకంటే పై స్థాయిలో ఉన్నవాడైతే, వాళ్లపై ఫిర్యాదులు తమ ఉద్యోగాలకు ఎసరు పెట్టే ప్రమాదం ఉందని వారు భయపడుతున్నారు. అందుకే వారు ధైర్యంగా ఫిర్యాదు చేయ లేకపోతున్నారు. ఒక్కో సందర్భం లో ఆ వ్యక్తి ఏదైనా చేస్తాడనే భయంతో కూడా మహిళ లు మౌనంగా ఉండిపోతున్నారు.

చట్ట ప్రకారం పది మందికన్నా ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి సంస్థా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ'ని ఏర్పాటు చేయాలి. దానికి ఒక సీనియర్ మహిళా ఉద్యోగి నాయ కత్వం వహించాలి. అందులో సగానికి పైగా మహిళా సభ్యులుం డాలి. మహిళల కోసం పనిచేసే ఏదో ఒక ఎన్జీవో ప్రతినిధికి కూడా అందులో సభ్యత్వం ఉండాలి.

పదిమందికంటే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థల్లో ఎవరైనా మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.**





# చెత్త బయట పడ వేస్తే చట్ట ప్రకారం చర్యలు

## - రూ.500 జరిమానా విధించే యోచన - మేయర్ మహంకాళి స్వామి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), మార్చి 7: చెత్త బయట పడ వేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి 49 వ డివిజన్ మార్కండేయ కాలనీలో శనివారం నాలా పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రూ 40. రూపాయలు రాగ్ పిక్కర్ కు చెల్లిస్తే నెల రోజులు ఇంటి వద్ద నుండి చెత్త సేకరిస్తారని అన్నారు. నగర పాలక సంస్థ కోట్లాది రూపాయల వ్యయం చేస్తూ వాహనాలు కొనుగోలు చేసి, పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తే ఇంటి ముందుకు వచ్చే సిబ్బందికి ఇవ్వకుండా రోడ్లు ,కాలువలు , ఖాళీ స్థలాల్లో పడవేయడం విచారకరమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెత్త బయట పడ వేస్తున్న వారికి రూ 500 రూపాయల జరిమానా విధించే యోచన చేస్తున్నామని అన్నారు. ఏళ్ల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నీరు నిలిచి పందులు, దోమల బెడద తీవ్రతరమైందని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పారిశుద్ధ్య వాహనాలు అద్దెకు తీసుకొని అదనపు సిబ్బంది ఉపయోగించుకొని పూర్తి స్థాయిలో కాలువల పూడిక తీత పనులు చేపడతామని అన్నారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆలోచనలకు అనుగుణంగా నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ రామగుండం గా తీర్చి దిద్దడం లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా ఆయన దగ్గరుండి పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇస్తూ నాలా లో పూడిక తీయించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు తో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ . గురు వీర , ఇ. ఇ. పి వి. రామన్ తదితరులు పాల్గొన్నారు.

**47వ డివిజన్ లో... :**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబ మూర్తి తో కలిసి 47 వ డివిజన్ లో బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు . సానిటేషన్ పరిశీలించారు . ఖాళీ స్థలాల్లో చెత్త జమ కాకుండా చూసుకోవాలని సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులను పరిశీలించారు. డార్క్ స్పాట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మునిసిపల్ సేవలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేయర్ స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు . ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పలు పంచుకోవాలని పిలుపు నిచ్చారు.

**58 వ డివిజన్ అడ్డగుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అడ్డగుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఏవైనా ఇబ్బందులుంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి ఆసుపత్రి ఆవరణ ,పరిసరాలు ఆరోగ్యకరంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు మేకల సమ్మయ్య, మేకల శారద, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ రాజమౌళి , వైద్యాధికారి స్నేహ లత, కమ్యూనిటీ ఆర్గనైజర్ అనిత తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సమాఖ్య భవనా నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : మహిళా సంఘాల భవనాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ అన్నారు.మహబూబాబాద్ మండలంలో కంబాలపల్లి , వేంనూర్ ఉత్తర తండా గ్రామ పంచాయతీలలో ఒక్కొక్క సమాఖ్య భవనానికి రూ.10 లక్షల రూపాయల చొప్పున నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే మురళి నాయక్ శనివారం భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఎప్పుడూ చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వీటితో పాటు నూతన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తుందని మహిళలు ఆత్మ గౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించిందని అన్నారు. నిరుపేదలకు సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేసిందని అన్నారు.అందరికి ఉచిత వ్యవసాయ విద్యుత్ అందిస్తుందని కాంగ్రెస్ 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇళ్లకు అందిస్తుందని అన్నారు.గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే మన ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచ్లు చీరిక వసంత ఉపేందర్,మంగీలాల్ ,ఎమ్మార్వో,ఎంపిడిఓ, ఏపీఎం మండల సమాఖ్య అధికారులు, మహబూబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రామ్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్ మహిళా సంఘాల సభ్యులు ,గ్రామ వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులకు ఏపీ ఎస్సీబి రూల్స్ వర్తింప చేయాలి

## - 10న హైదరాబాద్ మహా ధర్నాకు కదలిరండి
## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ నాగరాజు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


రామగుండం, మార్చి 7 : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 23 వేల ఆర్టిజన్ కార్మికులకు ఏపీ ఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ తూళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలి అన్ మ్యాన్ కార్మికులకు స్పాట్ బిల్డర్ కార్మికులకు పీస్ రేట్ కార్మికులందరికీ రెగ్యులర్ చేయాలని నాగరాజు డిమాండ్ చేశారు. ఏ శాఖలో నైనా ఒకే సంస్థ ఒకే రూల్స్ ఉంటుందని మన విద్యుత్ శాఖలో చట్టానికి విరుద్ధంగా రెండు రూల్స్ ప్రైవేట్ సెక్టార్ లో ఉన్నటువంటి బ్రిటిష్ కాలం నాటి చట్టం కొనసాగుతున్నాయని ఆరోపించారు. 1947 బ్రిటిష్ కాలం నాటి చట్టం స్టాండింగ్ ఆర్డర్ అమలు చేసి సుమారు 8 సంవత్సరాలు గడుస్తుందని గుర్తు చేశారు. 2019లో రిక్రూట్మెంట్ అయిన బ్యాచ్ జేఎల్ఎంలకు ఆఫ్ సైడ్ వర్తింపజేసి ఎలాంటి జీవో ఇంప్లిమెంటేషన్ లేకుండా ప్రమోషన్లు ఇచ్చారని అన్నారు. ఆర్టిజన్ కార్మికులు సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వారికి సఫరేట్ స్టాండింగ్ ఆర్డర్స్ రూల్ పెట్టి కార్మికులతో వెట్టిచాకి రి చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి ప్రమోషన్స్ ఇవ్వకుండా గ్రాడ్యూటీ, ఫే లీవ్స్, తెలంగాణ ఇంక్రిమెంట్లు, 24 గంటల ఇంక్రిమెంట్లు అమలు చేయకుండా శ్రమ దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. వేతనాలతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులేట్ చేసి ఒకే ఎపిసోడ్ రూల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు అనేకసార్లు యజమాన్యం ప్రభుత్వానికి నోటీసుల ద్వారా తెలిపిన స్పందన రావడంలేదని, అందుకే ఈ నెల 10న టిఎస్పిడిసిఎల్ సెక్రెటరీయెట్ ఆఫీస్ ముందు మహా ధర్నా తలపెట్టామని అన్నారు. విద్యుత్ శాఖలో ఉన్నటువంటి 9 ట్రేడ్ సంఘాలలో ఉన్న ఆర్టిజన్ కార్మికులు అంతా కలిసి టీవీఏఈ జెఏసిగా ఏర్పడి కార్మికుల డిమాండ్ల సాధనకు పోరాడేందుకు నిర్ణయించామని నాగరాజు తెలిపారు. హైదరాబాదులో ఈ నెల 10 నిర్వహించే మహాధర్నాకు ఆర్టిజన్ కార్మికులంతా భారీగా కదలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆరోజు ప్రభుత్వం యజమాన్యం సానుకూలంగా స్పందించిన పక్షంలో సమ్మె నోటీసు ఇవ్వడానికి నిర్ణయించామని నాగరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల మార్చి 7 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజులహొకార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తిహొచేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో



విద్యార్థుల సంఖ్యనుహొపెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# “వార్డు అభివృద్ధికి కృషి.. డ్రైనేజీ సమస్యకు తాత్కాలిక పరిష్కారం”

## - వెంటనే చర్యలు తీసుకున్న 12వ వార్డు కౌన్సిలర్ "మచ్చ కిషోర్ రెడ్డి"

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పటాన్‌చేరు, మార్చి 7 : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ప్రముఖ్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు తాత్కాలికంగా పరిష్కారం లభించింది. కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లడంతో దుర్వాసనతో పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు తమ సమస్యను వార్డు కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి సమస్య ఉన్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి జేసీబీ యంత్రం సహాయంతో డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగు, మట్టిని తొలగించే పనులను ప్రారంభించారు. డ్రైనేజీ మార్గాన్ని శుభ్రపరచడంతో రోడ్డు పైకి వచ్చిన మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. దీంతో చాలాకాలంగా నిలిచిపోయిన డ్రైనేజీ సమస్యకు తాత్కాలికంగా ఉపశమనం లభించిందని కాలనీవాసులు తెలిపారు. సమస్యను వెంటనే గుర్తించి పరిష్కార చర్యలు తీసుకున్న కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. వార్డును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. వార్డులో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను సూచించారు. ప్రజా సమస్యలపై తక్షణ స్పందనతో పరిష్కారం అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.



# మార్కెట్ యార్డ్‌లో మౌలిక సదుపాయాలను కల్పించాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ యార్డ్‌ను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో రైతులకు వ్యాపారులకు అందుతున్న సదుపాయాలను వారు సమీక్షించారు. కూరగాయల విక్రయ విధానం, మార్కెట్ నిర్వహణ మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో చర్చించారు.రైతులు తమ పంటలను సులభంగా విక్రయించుకునే విధంగా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మార్కెట్ యార్డ్‌లో పరిశుభ్రత, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశిం చారు. రైతులు, వ్యాపారులు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ యార్డ్ నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారి వెంట సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మార్కెట్ వ్యాపారులు పాల్గొన్నారు.


# ఉద్యోగ మేళను - సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన రాజు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : డిఆర్‌డిఏ-ఈజియంయం మహబూబాబాద్ జిల్లా ఆద్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతి, యువకుల నుండి “మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్” ప్రైవేట్ సంస్థ, జహీరాబాద్‌లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ ఉద్యోగాల కోసం పదవ తరగతి, ఇంటర్ పాస్, ఏదైనా ఐటిఐ ట్రేడ్ ఉండి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయసు ఉన్నా నిరుద్యోగ అభ్యర్థులకు ఈ నెల 13వ తేదిన ఉదయం 10:30 గంటలకు రైల్వే స్టేషన్ ప్రక్కన గల రామ మందిరం ఎదురుగ ఉన్న మహబూబాబాద్ జిల్లా సమాఖ్య కార్యాలయంలో ముఖా-ముఖీ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలెక్ట్ అయిన వారికి కంపెనీ జీతం స్టైపెండ్ రు.12000 నుండి రు.14300తో పాటు హాజరు బోనస్ ప్రతి నెల రూ.1000 ఇస్తారని, సబ్సిడి క్యాంటిన్ ఫెసిలిటీ నెలకు రూ.100లోపు ఉచిత రవాణా సౌకర్యం జహీరాబాద్ పట్టణం పరిసర ప్రాంతం నుండి కంపెనీ వరకు కల్పించ బడుతుందని,ఉచితంగా యూనిఫారం, టీ-షర్టు, షూస్ ఇస్తారని తెలిపారు. అర్హత, ఆసక్తి గల మహబూబాబాద్ జిల్లా గ్రామీణా ప్రాంత యువతి యువకులు ఈ ముఖా-ముఖీ ఇంటర్వ్యూకు హాజరవ్వాలని, మరిన్ని వివరాలు కోరకు జి.గణేష్ జాబ్ డిస్ట్రక్ట్ మేనేజర్, మొబైల్ నంబర్ 8522054266కు సంప్రదించాలని కోరారు.



# కెజిబివి పాఠశాలను సందర్శించిన జినుగు మరియన్న

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లికుదురు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, తహసీల్దార్ చందా నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.కుమార్, వైద్యాధికారి డా.చైతన్యలతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా, వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగెల ప్రోత్సహించాలని, మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి అంశాల పై విద్యార్థులకు నిత్యం అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు తెలిపినారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులతో పాటు, సిబ్బంది పాటించాలని, తాజా వేడి వేడి ఆహారం అందించాలని, విద్యార్థుల అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేయాలని పాఠశాల సిబ్బందితో అన్నారు. విద్యార్థులు అనారోగ్యంగా కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ లేనిదే మనుగడ లేదు



## - మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
## - కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
## - వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి 7 : మహిళ లేనిదే మనుగడ లేదని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటుదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వనపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తొలి సంతకం రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆఫీసులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు సంబంధించిన దస్త్రంపై చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీలకు మహిళలనే చైర్ పర్సన్ గా ఉండేలా చేశారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులు కుట్టేందుకు మహిళా సంఘాలకు అప్పగించారని నేడు విద్యార్థులకు దుస్తులు తయారీలో మహిళలు ఎంతో ఆర్థిక స్వావలంబన పొందుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం సైతం మహిళలు ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అన్నింటికీ మించి ఆర్టీసీ బస్సులో కొనుగోలులో మహిళలను భాగస్వామ్యంలో బస్సులను కొనుగోలు చేసి నెలకు 70000 రూపాయల ఆదాయం వచ్చేలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఎలాంటి తనకా లేకుండా ఒక్కో మహిళలకు 20 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అని చెప్పారు. హైదరాబాదులోని శిల్పారామం వద్ద వేల కోట్ల విలువగల రెండు ఎకరాల స్థలంలో మహిళల ఉత్పత్తులను ఏర్పాటు చేశారని దాంతో స్వయం ఉపాధి ఎంచుకున్న మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సమైక్యల ద్వారా ఏర్పాటు చేయించి తద్వారా వచ్చే కమిషన్లతో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. మహిళల పేరునే ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుని రేషన్ కార్డులు జారీ చేస్తుందని ఆయన తెలిపారు. దాంతోపాటు మహిళలకు 10 లక్షల బీమా సౌకర్యం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ఇట్టి సౌకర్యాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రుణం పొందిన మహిళలు ఎవరైనా మరణిస్తే వారికి సంబంధించిన రుణమాఫీ చేసేందుకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన వివరించారు. మహిళల పేరు నే డీజిల్ బంకుల ఏర్పాట్లు చేస్తుందని వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండల కేంద్రంలో మహిళల పేర్లు మొదటి డీజిల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.మహిళా నిర్వహణలో సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుచేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని మహిళలు స్థిరపడితే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని ఆలోచించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మహిళలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. తల్లిగా భార్యగా చెల్లిగా అక్కగా అనేక రూపాల్లోహా మహిళా తన శక్తిని నిరూపించుకుంటుందని అలాంటి మహిళ గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని వనపర్తిలో గత 50, 60 సంవత్సరాల క్రితమే పైసలు ముద్రించే ముద్రణ యంత్రం ఉండేదని సెంట్రల్ లైటింగ్ సిస్టం కూడా ఉండేదని, నిజాం కాలంలోనే వనపర్తి లో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయబడిందని. గతంలో ఉన్న కొందరు వనపర్తిని పూర్తిగా తామే అభివృద్ధి చేశారని చెప్పడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికైన మహిళా కౌన్సిలర్ల అందర్నీ ఆయన శాలువాలతో సత్కరించి గౌరవించారు. అనంతరం మున్సిపాలిటీ వర్కర్ల పని చేసే మహిళలను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మహిళహా ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే దామన్న సేవలు చిరస్మరణీయం

## - నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మార్చి 07 : మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి (దాము) ప్రజాక్షేత్రంలో అందించిన సేవలు చిరస్మరణీయమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు పేర్కొన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్ పల్లి ఎమ్మెల్యేగా దాము ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేండ్ల రాజన్న, గడ్డం శివారెడ్డి, గడ్డం రాజారెడ్డి, కొండ్లేపు శ్రీనివాస్, వేముల రవి, తోకల సత్యనారాయణ, అశోక్, న్యాయవాది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అల్లీపూర్ హాస్టల్ లో జెడ్పి సిఈవో ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి
## - జడ్పీ సిఈవో గౌతమ్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మార్చి 07 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాయ్స్ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతి గృహం పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులను ఆదేశించారు. తప్పనిసరిగా వసతి గృహం ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, వసతి గృహం ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని, వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణ గల విద్య అవసరమని విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.





# విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెటిపేట, మార్చి 07 : ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెటిపేట మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం మరలా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మార్చురీ గది నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి లోని రోగులతో మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ లో మున్సిపల్ అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మార్చి 07 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రాయికల్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అదనపు కలెక్టర్ రాజగౌడ్ (లోకల్ బాడీస్), మున్సిపల్ చైర్మన్ తో కలిసి పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, చెత్త సేకరణ విధానం తదితర అంశాలను అదనపు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల మార్చి 7 : ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం మరలా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మార్చురీ గది నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి లోని రోగులతో మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కుక్కను ఖననం చేసి మానవత్వం చాటిన చింతల లోకేష్

## విశ్వాసానికి ప్రతీకైన కుక్కకు గౌరవం-ప్రజల సమస్యకు వెంటనే స్పందన

(ప్రజాలక్ష్యం బ్యూరో)



బెల్లంపల్లి, మార్చి 07 : మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డు టేకులబస్తి గుడి ముందు ఒక కుక్క చనిపోవడంతో అక్కడ దుర్వాసన వ్యాపించి వార్డు ప్రజలు, గుడికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని ఉదయం స్థానికులు 15వ వార్డు టేకులబస్తి కౌన్సిలర్ చింతల వసంత కి తెలియజేశారు. దీనికి వెంటనే స్పందించిన ఆమె తన కుమారుడు చింతల లోకేష్‌ను ఘటన స్థలానికి పంపించారు. అక్కడికి చేరుకున్న లోకేష్ చనిపోయిన కుక్కను స్వయంగా తొలగించి సమీప ప్రాంతంలో ఖననం చేసి పరిసరాల్లో పరిశుభ్రత నెలకొనేలా చర్యలు చేపట్టారు. దీంతో అక్కడి పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. మనుషుల పట్ల అపారమైన విశ్వాసం, నిబద్ధత చూపించే జంతువుల్లో కుక్కకు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి విశ్వాసానికి ప్రతీకగా భావించే కుక్క చనిపోయినప్పుడు దానిని గౌరవంగా ఖననం చేయడం ద్వారా చింతల లోకేష్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడమే కాకుండా జంతువుల పట్ల కరుణ, మానవత్వం చూపిన ఆయన చర్యను స్థానికులు అభినందించారు. 15వ వార్డు టేకులబస్తి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లోకేష్ సేవాభావాన్ని ప్రశంసించారు.

# హెచ్‌ఐవి వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## - జిల్లాలో 6670 మంది ఆడపిల్లలు అర్హులు
## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : 14 సంవత్సరాల వయసు కలిగిన ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్పివి వ్యాక్సిన్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ శనివారం తన కలెక్టరెట్ లో ఆవిష్కరించరు. జిల్లాలోని 14 సంవత్సరా వయస్సు ఉన్న ఆడపిల్లలకు ఆదివారం వ్యాక్సిన్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఏరియా హాస్పిటల్ తొర్రూరు, గూడూరు లలో ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో 6670 మంది పిల్లలు అర్హులు ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ విజయ్, జయరాం , స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో స్త్రీపాత్ర విశిష్టమైనది

## - లక్ష్యాన్ని సాధించడంలో మహిళలది ప్రత్యేక స్థానం
## - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి శనివారం మహిళా కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా విశిష్టమైంది అని అన్నారు. కుటుంబ అభివృద్ధిలాగానే తమకు అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని మహిళలు తమ ప్రతిభ చాటుకుంటున్నారని అన్నారు. అటువంటి మహిళలను గౌరవించడం మన సంస్కారాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించడం మన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. సన్మానం పొందిన మహిళా కౌన్సిలర్స్‌లో భారతి ప్రేమ్‌నాథ్‌రెడ్డి, స్వాతి హరిబాబు, ఏర్వ అరుణ శ్రీనివాసులు, శిరీష రమేష్ గౌడ్, శంకరమ్మ బాబు నాయక్, అయేషా సిద్ధిఖీ, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ,జ్యోతి రమణ మరియు నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్, విజయ్ కుమార్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, మదన్, మహేశ్వర్ రెడ్డి, వెంకట్ సాగర్, మంద రాము, హర్షద్, మహేష్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహా ధర్నాను విజయవంతం చేయండి

## - ఉమ్మడి మెదక్ జిల్లా టీవీఎఈ జేఏసీ జాయింట్ సెక్రెటరీ బి. చంద్రబానప్ప

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, మార్చి 07 : తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్, అన్మ్యాండ్ వర్కర్స్,పీస్ రేట్ కార్మికుల కోసం ఈనెల10న (మంగళవారం) హైదరాబాద్ టీజీ ఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ ఆఫీస్ ముందు తెలంగాణ రాష్ట్ర టీవీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో జరపతలపెట్టిన ఆర్టిజన్ కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని టీవిఏఈ జేఏసి ఉమ్మడి మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి.చంద్రబానప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలోని యాజమాన్యాలకు ఎలాంటి ఆర్థిక భారం పడని ఆర్టిజన్ కార్మికులందరికీ కన్వర్షన్ ఇచ్చి ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలన్నారు. సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న అనూమాండ్ వర్కర్స్ నీ ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్,ఎస్ పి ఎం వర్కర్స్,సెక్యూరిటీ గార్డు అందరినీ 30రోజుల పని దినాలను వర్తింపచేస్తూ జీ.ఓ నెంబర్ 11ప్రకారం వేతన చట్టాలను అమలు చేయాలని కోరారు.ఇటు యాజమాన్యం,అటు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించినటువంటి సమ్మె చివరి అస్త్రంగా పేర్కొంటూ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిత్యం రాష్ట్రంలో అందరికీ వెలుగులు పంచుతూ కార్మికుల కుటుంబాలు మాత్రం చీకట్లో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమ్మెకు పూర్తి బాధ్యత యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పుష్కరాల ఏర్పాట్లు పరిశీలన



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెటిపేట, మార్చి 07 : లక్షెటిపేట పట్టణంలోని గోదావరి వద్ద వచ్చే ఏడాది జూన్ లో నిర్వహించనున్న పుష్కరాలకై చేపడుతున్న ఏర్పాట్లను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.గతంలో జరిగిన పుష్కరాల కంటే ఈసారి జరగనున్న పుష్కరాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని అందుకోసం గోదావరి పరిసర ప్రాంతాల్లో సుమారు 20 ఎకరాల వరకు పార్కింగ్ కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 10ఎకరాల ప్రభుత్వ స్థలంలో పనులు కూడా చేపట్టనున్నట్లు అధికారులకు వెల్లడించారు.


# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 7 : ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాలోని దహెగాం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, సరైన కారణం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు.





వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా, ఇలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సంబంధించిన నిర్మాణంలో ఉన్న వి.వో. భవనాన్ని పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత గుత్తేదారు సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక ఒప్పంద పద్ధతిన పని చేస్తూ విధులకు గైర్హాజరు అయిన డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజోజ్ ను విధుల నుండి తొలగించాలని, ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ల్యాబ్ టెక్నీషియన్స్ సందీప్, వినోద్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# భీమిని పీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్య శిబిరం ప్రారంభం

## - ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య సేవలు

(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల, మార్చి 7 : మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మాతా-శిశుసంరక్షణ సేవలు, చిన్న పిల్లలకు టీకాలు, తల్లి-బిడ్డల ఆరోగ్య సేవలు, కంటి నిపుణులచే చికిత్సలు, జనరల్ ఫిజీషియన్ సేవలు, ఆర్థోపెడిక్, డెంటల్ వంటి స్పెషలిస్ట్ వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 30 సంవత్సరాలు పైబడిన వారిలో అసంక్రమణ వ్యాధులను గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించడం,రోగులను గుర్తించి మందులు అందించడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ సెక్రెటరీలు, సర్పంచ్‌ల సహకారంతో దోమల నివారణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం, పౌష్టికాహారం కోసం కిట్లను అందజేయడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రష్మీ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ రావు రవళి, డాక్టర్ తారక్, డాక్టర్ రఫీ, డాక్టర్ షబ్బీర్ అహ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిర్మల, డిపిఓ ప్రశాంతి, డిపిహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ జలపతి, ఉమాశంకర్, ఆరోగ్య ఆశ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, ఐకెపి బృందాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని, వ్యాధులను త్వరగా గుర్తించి నిపుణులచే గ్రామాలకే చికిత్సలు అందించడం జరుగుతోందని తెలిపారు.





# సమాజ అభివృద్ధికి మహిళలు ఆదర్శంగా నిలవాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి జిల్లా శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని అన్నారు. విద్యావంతురాలైన మహిళ అన్ని రంగాల్లో తన ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగగలదని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు . మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిలో చాలా సంక్షేమ కార్యక్రమాలు మహిళల పేరుమీదే మంజూరు చేయబడుతున్నాయని తెలిపారు. ప్రతి రంగంలో మహిళలు ముందుకు వచ్చి తమ సామర్థ్యాలను నిరూపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ మహిళల పట్ల లింగ వివక్ష తొలగింపు కుటుంబ వ్యవస్థ నుండే ప్రారంభం కావాలని అన్నారు. తల్లిదండ్రుల ఆలోచనా విధానం మారినప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు . పనిచేసే మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా ఉండేలా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ, మహిళల సాధికారతకు విద్య, అవగాహన మరియు ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. "బేటీ బచావో -- బేటీ పడావో" కార్యక్రమం ద్వారా బాలికల విద్య, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు . ప్రతి కుటుంబంలో బాలికలకు సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. అలాగే ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మహిళా కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులను ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, వివిధ శాఖల మహిళా అధికారులు, కార్పొరేటర్లు, మహిళా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మహిళా సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాగజ్‌నగర్, మార్చ్ 7 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాస్పల్లి నందు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భరోసా కేంద్రం నిర్వాహకురాలు సబ్ ఇన్స్పెక్టర్ తిరుమల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుకూరు సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు,చట్టాలు, విద్యార్థుల క్రమశిక్షణ,ఫోక్స్ చట్టం గురించి మాదకద్రవ్యాల వలన జరిగే నష్టాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా శైలజ అడ్వకేట్ వివరించడం జరిగిందన్నారు. అదేవిధంగా మెడిటేషన్ యోగ ఆరోగ్యం గురించి సుమలత విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయ సత్యనారా యణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి క్రమశిక్షణ తో ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని అదేవిధంగా పదవ తరగతి పరీక్షలలో 100% ఫలితాలు సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులు నాగరాణి వనిత, భరోసా కేంద్ర నిర్వాహకురాలు తిరుమల, శైలజా, సుమలత, లను ఘనంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు నాగరాణి రవికుమార్ సత్యనారాయణ హాస్మీ, వనిత, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాగజ్‌నగర్, మార్చ్ 7 : కుమురం భీం జిల్లా, కౌటాల మండలం పాత కన్నెపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం మరియు సౌకర్యాలను పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, శుభ్రత వంటి అంశాలపై అంగన్‌వాడీ సిబ్బందికి సర్పంచ్ పలు సూచనలు చేశారు. చిన్నారులకు సమయానికి పోషకాహారం అందిస్తూ, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అన్నపాసన కార్యక్రమం కూడా నిర్వహించారు. గ్రామంలో చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని సర్పంచ్ మోర్లె పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్లె సమత, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, యువ నాయకులు మోర్లె పాండురంగ్, ఎఎన్ఎం టెంటు బాయి, అంగన్‌వాడీ టీచర్ హేమావతి, ఆశ వర్కర్ మోర్లె అనిత,ఆయా జునారి భారతి మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, మార్చి 07 : జాతీయ గణాంక శాఖ 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా శనివారం మెట్ పల్లి పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసుకుని, ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి, మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు, సభ్యులు, వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో, ఎన్ని గంటలు పని చేశారో, ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం స్పందన, మున్సిపల్ మేనేజర్ ఎస్. వెంకటలక్ష్మి, ఎంపీ ఎస్ఓ గంగారెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ మాదారపు ప్రగతి, ముద్దం రచన, బిల్ కలెక్టర్స్ పటేరి ధర్మేందర్, కుంట నిఖిల్, పాలెపు స్వప్న, మార్గం రాకేష్, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పీలు గుజ్జేటి సరోజ, సుద్దాల అమల, జంగం స్వప్న, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ, పోలీస్, మైనింగ్, పంచాయతీరాజ్ శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 07 : ఇసుక అక్రమ రవాణా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక సరఫరా తదితర అంశాలపై రెవెన్యూ, పోలీస్, మైనింగ్, పంచాయతీ రాజ్ శాఖలతో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ శనివారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అన్ని శాఖలు సమన్వయంతో అరికట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక సరఫరా చేయాలని తెలిపారు. ఇసుక రవాణాలో నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, మైనింగ్ అధికారి వెంకటరమణ, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నూకాంబిక దేవాలయంలో ఎమ్మెల్యే సతీమణి పూజలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, మార్చి 7 : పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రం టిటిఎస్ బర్మా శ్రీలంక కాంధీశీకుల ఆరాధ్య దైవం నూకాంబిక ఆలయంలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం త్వరలో నిర్వహించనున్న నూకాంబిక జాతర కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై నూకాంబిక జాతర కమిటీతో చర్చించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్తానని మనాలి ఠాకూర్ అన్నారు. అనంతరం నూకాంబిక జాతర ప్రచార కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ జె.రామారావు, ఇండిబిల్లి రవీందర్ కుమార్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రామగుండం, మార్చి 7 : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంమొర్మూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ అలేఖ్య సూపర్వైజర్ సువర్ణ ఆదేశాల మేరకు శనివారం టీచర్ పెండ్యాల విమలాదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు పూలమాలు వేసి స్వీట్స్ అందించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ వేణుమాధవ్, సర్పంచ్ మగిడి స్వరూప, శ్రీనివాస్, ఎల్లంపల్లి సర్పంచ్ ఆరుమళ్ళ మాధవి హాజరై మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కమల, ఆశా వర్కర్లు స్రవంతి, శిరీష, జ్యోతి, పుష్ప, కమిటీ సభ్యులు ఆర్.లావణ్య, డి.సంగీత, బి.స్రవంతి, బి.అనూష, డీలర్ శారద, వనమాల, గర్భిణీ బాలింతలు ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# అర్‌యూపీపీ మెదక్ జిల్లా శాఖ క్యాలెండరు ఆవిష్కరణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 07 : రికగనైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ బిమెదక్ జిల్లా శాఖ క్యాలెండర్ ను మెదక్ జిల్లా విద్యాధికారి ఏ.విజయ శనివారం రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల పెంపుకై భాషా పండితులందరూ కృషి చేయాలని సూచించారు. అధ్యక్షులు నాగేందర్ మాట్లాడుతూ మిగిలిపోయిన భాషా పండితులందరికీ ఈ వేసవి సెలవుల్లో ప్రమోషన్లు ఇవ్వాలని, ఈమధ్యనే విద్యా కమిషన్ ఇచ్చిన నివేదికను అర్ యూపీపీ టిఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నూతన అధ్యక్షులు బొల్లు నాగేందర్, నూతన ప్రధాన కార్యదర్శి గడ్డం శశి కుమార్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు సిద్ధిరాములు, హెచ్.ఘనపూర్ జిహెచ్ఎం ఏ.కరుణాకర్, బూరుగుపల్లి జిహెచ్ఎం నాగుల్ మీరా, మిత్రులు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయం



**- కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు**
**- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్**
**- సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ**
**- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**
**- కార్యక్రమానికి హాజరైన హైకోర్టు న్యాయ మూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల, మార్చి 07 : కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన లో పాల్గొనగా, సిరిసిల్లలో హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేసి.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు. నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు సిరిసిల్ల జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్ ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.

**న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం**

ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నిష్పక్షపాతం.. నైతిక విలువలు కాపాడడం అత్యంత ముఖ్యమని ఆ దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, న్యాయ పరిపాలన, సమానత్వం, నాణ్యమైన న్యాయ సేవలు అందేలా న్యాయమూర్తులు, న్యాయవాదులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బార్ సభ్యులు సత్యాన్ని వెలికితీసే బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు న్యాయం అందేలా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.

**సిరిసిల్ల జిల్లా సంపదకు కేంద్రం, చరిత్రకు నిలయం**

రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ పేర్కొన్నారు పెద్ద టెక్స్టైల్ పవర్ లామ్ కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నదని చెప్పారు. సిరిసిల్లను పవర్లూమ్ నగరంగా కూడా పిలుస్తారనీ. ఇక్కడ వేలాది మంది నేత కార్మికులు పగలు రాత్రి శ్రమించి దేశవ్యాప్తంగా పేరు పొందిన వస్త్రాలను తయారు చేస్తున్నారని తెలిపారు. సిరిసిల్లలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం దేశంలో ప్రసిద్ధి చెందిన పవిత్రక్షేత్రాలలో ఒకటి. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారనీ. ఈ ఆలయం ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందనీ తెలిపారు. సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతల్లో నేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇక్కడి నేత కార్మికులు తయారు చేసే చీరలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్లు, ఇతర వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వేలాది కుటుంబాలు ఈ టెక్స్టైల్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు. అందుకే సిరిసిల్లను చరిత్ర, ఆధ్యాత్మికత, పరిశ్రమలు కలిసిన సంపద నగరంగా పేర్కొంటారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంస్కృతి, కార్మికుల కృషికి ప్రతీకగా నిలిచిన సిరిసిల్ల ఒక ముఖ్యమైన జిల్లాగా ప్రఖ్యాతిగాంచిందని పేర్కొన్నారు.

**ల్యాప్ టాప్ లు పంపిణీ..**


జిల్లా సంక్షేమశాఖ ఆద్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్ట్ లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

**హైకోర్టు న్యాయమూర్తులకు సన్మానం**

అనంతరం హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, 1వ అదనపు జిల్లా జడ్జి బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల-కమ్-ఎఫ్ఏసీ: కార్యదర్శి, డిఎల్ఎస్ఏ పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ.ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు కావేటి సృజన, గడ్డం మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, గవర్నమెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన యువ క్రీడాకారుడు

**- క్రికెట్ పిచ్ నిర్మాణానికి దాతల సహాయం కోరుతున్న రేగొండ యువకుడు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భూపాలపల్లి, మార్చి 7:జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలానికి చెందిన ఓ యువ క్రీడాకారుడు మాటలు రాకపోయినా, వినికిడి శక్తి లేకపోయినా క్రికెట్పై ఉన్న అమితమైన ఆసక్తితో జాతీయ స్థాయికి ఎదిగి అందరి ప్రశంసలు పొందుతున్నాడు. తాజాగా రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన ఈ యువ క్రీడాకారుడు ప్రస్తుతం తన శిక్షణను మెరుగుపరుచుకోవడానికి, స్థానిక యువతకు క్రీడా అవకాశాలు కల్పించేందుకు శాశ్వత క్రికెట్ పిచ్ నిర్మాణం కోసం దాతల సహాయం కోరుతున్నాడు. రేగొండలోని క్రికెట్ గ్రౌండ్లో ప్రాక్టీస్ పిచ్ ఏర్పాటుకు ఇప్పటికే సిమెంట్ బెడ్ పనులను ప్రారంభించారు. అయితే ఈ పిచ్ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి చుట్టూ నెట్లు ఏర్పాటు చేయడం, అవసరమైన క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడం వంటి పనులకు మరిన్ని నిధులు అవసరమవుతున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ క్రీడాకారుడు తన సొంత ఖర్చులతో అన్ని పనులను పూర్తి చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. శారీరక వైకల్యాన్ని జయించి జాతీయ స్థాయికి చేరుకున్న ఈ యువకుడి పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో రేగొండ మండలంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు స్పందించి క్రికెట్ పిచ్ నిర్మాణానికి ఆర్థికంగా లేదా వస్తు రూపంలో (సిమెంట్, నెట్లు, క్రీడా సామాగ్రి మొదలైనవి) సహాయం అందించాలని కోరుతున్నారు. ప్రజల నుంచి లభించే చిన్న సహాయం కూడా ఈ ప్రతిభావంతుడైన క్రీడాకారుడిని భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# చీపురు పట్టి వీధులు ఊడిచిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, మార్చి 7 : భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలంలోని మద్రాస్ తండ గ్రామ పంచాయతీలో శనివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శ్రమదానం కార్యక్రమంలో చీపురు పట్టి వీధులను శుభ్రపరచారు. వీధుల వెంట ఉన్న ముళ్ల చెట్లను గొడ్డలితో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ ప్రణాళికను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మద్రాస్ తండా గ్రామం నందు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన బానోత్ రజిత రాంబాబు, బానోత్ అనుష సాయి ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన ఇల్లులను ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సొంత ఇంటి కలను నెరవేర్చుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐటీడీఏ ద్వారా ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన మాలోత్ కుమారి బాలకృష్ణ మరియు భూక్య సునీత, శ్రీనుల ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మద్రాస్ తండా సర్పంచ్ మంగ్లీ, వివిధ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి నాయకులు టేకులపల్లి ఎంపీడీవో బైరు మల్లేశ్వరి, హౌసింగ్ ఏఈ నూనావత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# సులానగర్ జెడ్పిఎస్ఎస్ లోమండల స్థాయి బాల మేళా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, మార్చి 7:భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలలోని జెడ్పిఎస్ఎస్, సులానగర్ లో శనివారం మండల స్థాయి బాలమేళా (2.0)ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న ప్రాథమిక స్థాయి పిల్లలలోని ప్రతిభను వెలికి తీయడంలో భాగంగా ఈ బాల మేళాను నిర్వహించుకోవడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని అన్ని కాంప్లెక్స్ లలో బోధన అభ్యాసన సామర్థ్యాలు కలిగిన మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థులను, మండల స్థాయిలో బాల మేళా పేరుతొ పోటీ నిర్వహించి జిల్లా స్థాయిలో జరిగే బాల మేళాకు ఎంపిక చెయ్యడం జరుగుతున్నదని, జిల్లా స్థాయి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బాలమేళా కార్యక్రమంలోసులానగర్ ప్రధానోపాధ్యాయులు దేవదాస్, ఎంఆర్పిలు వాంకుడోత్. రమేష్ బాబు, సారయ్య, విష్ణు ప్రియా, పూల్ సింగ్, వెంకటరావు, నాగు నాయక్, వీరన్న,బాలాజీ, పన్నాలాల్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసులతో టచ్లో మావో అగ్రనేత గణపతి ?

**లొంగిపోవాలని ఇప్పటికే సిఎం, డిజిపిల వినతి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : మావోయిస్టు అగ్రనేత గణపతి తెలంగాణ పోలీసుల టచ్లోకి వచ్చాడరిన సమాచారం. నిజానికి శనివారం లొంగిపోతాడని ప్రచారం జరిగింది. కానీ అలా జరగలేదు. అయితే వారం, పది రోజుల్లో గణపతి లొంగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ బృందం నేపాల్, ఫిలిప్పీన్స్ వెళ్లనుంది. గణపతి పోలీసుల ముందు లొంగిపోతే రక్షణ కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్జీకి చెందిన పీఎల్జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పిలుపు ఇచ్చిన గంటల్లోనే గణపతి పోలీసుల టచ్లోకి వచ్చాడంటూ వార్తలు రావటం గమనార్హం. ఇకపోతే నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్ధానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

దేవ్జీకి చెందిన పీఎల్జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉన్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్టు అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని లొంగిపోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం లొంగిపోయిన 130 మందిని వివిధ ప్రాంతాల నుండి తీసుకుని వచ్చాం. 130 మందిని ఒక చోట చేర్చడానికి మా డిపార్ట్మెంట్ తీవ్రంగా శ్రమించింది. లొంగిపోయిన మావోయిస్టులకు నిబంధనలకు అనుగుణంగా పునరావాసం కల్పిస్తాం' అని అన్నారు.

# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**దానం , కడియంలపై తీర్పు రిజర్వ్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి 7 : తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఛాంబర్లో కీలక విచారణ జరిగింది. ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు చట్టాలపై అవగాహన**

(ప్రజాలక్ష్యం బ్యూరో)



మంచిర్యాల మార్చి 7 : మంచిర్యాల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థినులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు ధైర్యంగా ముందుకు సాగి ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలో వివరించారు. గొప్ప మహిళల చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. అలాగే విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రభుత్వ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం ఎలా పొందాలో కూడా వివరించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి భాగ్యవతి, మహమ్మద్ సమ్దన్ (చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్), సబ్బాని సాధయ్య (అసిస్టెంట్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్), రాజుర రాములు (అసిస్టెంట్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్) కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# కళాశాలలో మహిళ దినోత్సవం వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాగజ్నగర్, మార్చ్ 7 : కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీదేవి మాట్లాడుతు నేడు మహిళలు అన్ని రంగాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినరసింహం మాట్లాడుతు సమాజంలోని అన్ని రంగాలలో మహిళలు ముఖ్య భూమిక పోషిస్తు శాస్త్ర సాంకేతిక రంగాలలోను ముందుకు వెళ్ళడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా అధ్యాపకులను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్, మహిళా సాధికారత విభాగం ఇంచార్జ్ బి.రోజ్ మేరి,ఐ.క్యు.ఎ.సి ఇంచార్జ్ డా.ఇ.శారద పాల్గొన్నారు.

# ప్రతి సింగరేణియుడు గుడెల్లి రాజేశంను ఆదర్శంగా తీసుకోవాలి



**- ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్.**
**- సివిల్స్ విజేత సృజన తండ్రి గుడెల్లి రాజేశంకు ఘన సన్మానం.**
**- సింగరేణి బిడ్డగా కీర్తి గడించిన సృజనకు ప్రత్యేక ప్రశంసలు.**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటీ (గోదావరిఖని), మార్చి 7 : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి) నిర్వహించిన సివిల్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 55వ ర్యాంకు సాధించి, తెలంగాణలో తొలి స్థానం దక్కించుకున్న సింగరేణి బిడ్డ గుడెల్లి సృజన తండ్రి గుడెల్లి రాజేశంను శనివారం ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజేశంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, సింగరేణి ఆర్జీత్రీ ఓసీపీ-1లో ఉద్యోగం చేస్తున్న రాజేశం తన కుమార్తె ప్రతిభను గుర్తించి ఐదేళ్లపాటు ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ కోచింగ్ ఖర్చులకు వెనుకాడకుండా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. భార్య రాణి సహకారం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో కుమారులు రవితేజ, విష్ణుతేజలతో సమానంగా సృజనకు అవకాశాలు కల్పించడం ప్రతి తల్లిదండ్రికి ఆదర్శమని పేర్కొన్నారు. సెంటెనరీ కాలనీలో పదో తరగతి వరకు చదివిన సృజన, అనంతరం హైదరాబాద్లో ఇంటర్ పూర్తి చేసి, సింగరేణి ప్రాంతంలోని జేఎన్టీయూ (మంథని)లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించారు. ప్రపంచంలో అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటైన సివిల్స్లో విజయం సాధించడం ద్వారా సింగరేణి ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. ప్రతి సింగరేణి ఉద్యోగి కష్టపడి సంపాదించే జీతంతో కుటుంబ సంక్షేమం, పిల్లల ఉన్నత భవిష్యత్తు కోసం కృషి చేయాలని, ఈ విషయంలో గుడెల్లి రాజేశం కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తిరుపతి సూచించారు. పట్టుదలతో కృషి చేసి విజయం సాధించిన సృజనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## షాపులో కొన్న నెయ్యి ఒరిజనలా లేదా కల్తీదా? ఇలా చేస్తే ఈజీగా తెలిసిపోతుంది



మన భారతీయుల వంటగదుల్లో ఉండే అతిముఖ్యమైన పదార్థాలలో నెయ్యి ఒకటి. స్వచ్ఛత, సాంప్రదాయినికి చిహ్నంగా నెయ్యిని భావిస్తుంటారు. వంటల్లో మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక సంప్రదాయాలలో,పూజలు వంటి వాటికి నెయ్యిని వాడుతుంటారు. నెయ్యి చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగించబడుతుంది. ఇక నెయ్యిని ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాలుగా మేలు జరుగుతుంది. అనేక ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కూడా నెయ్యి మనల్ని కాపాడుతుంది. ఆయుర్వేదంలో కూడా నెయ్యికి ఓ ప్రత్యేక స్థానం ఉంటది. నీటితో కలపండి మీరు కొన్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అని అనుమానంగా ఉంటే.. చిన్న గిన్నెలో కొద్దిగా షాపు నుంచి కొన్న నెయ్యి వేయండి. అందులోనే రెండు మూడు చుక్కల నీళ్లు వేయండి. కాసేపు తర్వాత ఆ నెయ్యి నీటిలో వెంటనే కలిసిపోకుండా విడిపోయినట్లుగా అనిపించినా లేదా నీటి చుక్కలు నెయ్యి పైన తేలుతూ ఉన్నట్లు కనిపించినా అది కల్తీ నెయ్యి అని అర్థం చేసుకోవచ్చు. ఇలా జరిగిందంటే ఆ నెయ్యిలో ఖచ్చితంగా ఇతర పదార్థాలు అంటే ఆయిల్ లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. అదే స్వచ్ఛమైన నెయ్యి అయి ఉంటే అందులో నీరు కలిపినప్పుడు అది వేరుగా కాకుండా,నీటితో కలిసి ఒక మృదువైన మిశ్రమంగా తయారవుతుంది. అది నీటిలో కలిసినా కూడా తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఈ చిన్న పరీక్షతో నెయ్యి నాణ్యతను నిర్ధారించుకోవచ్చు.

రంగు మంచి స్వచ్ఛమైన నెయ్యి ఎప్పుడూ లేత బంగారు పసుపు రంగులో ఉంటుంది. ఈ రంగు చూడటానికి చాలా ఆకర్షణీయంగా,ఫ్రెష్ గా అనిపిస్తుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యి సాధారణం కంటే ఎక్కువగా తెల్లగా ఉంటే అది స్వచ్ఛమైనది కాకపోవచ్చు. అలా ఉంటే అందులో పిండి పదార్థాలు,హానికరమైన రసాయనాలు లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. నకిలీ నెయ్యికి.. అసలైన,మంచి నెయ్యికి ఉండే సహజమైన బంగారు రంగు ఉండదు. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని రంగును జాగ్రత్తగా పరిశీలించడం చాలా చాలా ముఖ్యం. రంగును బట్టి అది స్వచ్ఛమైనదా కాదా అని కొంతవరకు గుర్తించవచ్చు.

ఫ్రిడ్జ్ లో పెట్టండి మీరు కొన్న నెయ్యి స్వచ్ఛమైనదా కాదా అని మరొక టెస్ట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఒక చిన్న గిన్నెలో కొద్దిగా నెయ్యి తీసుకొని దానిని కొన్ని గంటలపాటు మీ ఫ్రిజ్‌లో పెట్టేయండి. కాసేపయ్యాక చూడండి. స్వచ్ఛమైన నెయ్యి అయితే అది గట్టిగా మారిపోతుంది. అంతేకాదు మీరు దానిని తాకితే జిడ్డుగా అనిపించకుండా ఒక గట్టి వెన్నలా ఉంటుంది. ఎలాంటి జిడ్డు మరకలు కూడా ఉండవు. స్వచ్ఛమైన నెయ్యి తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఒకవేళ ఆ నెయ్యి ఫ్రిజ్‌లో పెట్టిన తర్వాత కూడా పూర్తిగా గట్టిపడకుండా ద్రవంగానే ఉండినా, లేదా దాని చుట్టూ జిడ్డు జిడ్డుగా అనిపించినా అది కల్తీ నెయ్యి అయ్యే అవకాశం ఉంది. అలా ఉంటే, అందులో జంతువుల కొవ్వులు లేదా తక్కువ నాణ్యత కలిగిన చౌకైన ఆయిల్స్ వంటివి కలిపి ఉండవచ్చు. ఇటువంటి పదార్థాలు నెయ్యి సహజమైన గట్టిపడే స్వభావాన్ని మార్చేస్తాయి. కాబట్టి ఇకపై మీరు నెయ్యి కొన్నప్పుడు దాని స్వచ్ఛతను పరీక్షించడానికి ఈ ఫ్రిజ్ ట్రిక్‌ను తప్పకుండా ప్రయత్నించండి.

వాసన స్వచ్ఛమైన నెయ్యిని ప్యాకెట్ ఓపెన్ లేదా బాక్స్ మూత తీసినా మీ ముక్కుపుటాలను తాకే ఆ సువాసన అద్భుతంగా ఉంటుంది. అది పాల నుండి వచ్చిన సహజమైన కొవ్వుల ప్రత్యేకమైన వాసన. ఆ సువాసనలోనే నెయ్యి స్వచ్ఛత దాగి ఉంటుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యికి ఆ మధురమైన వాసన లేకపోతే లేదా అది పుల్లగా అనిపించినా లేదా మీకు ఏదో అసహ్యకరమైన వాసన వస్తున్నట్లు అనిపించినా జాగ్రత్త వహించండి. అలా ఉంటే ఆ నెయ్యిలో వేరే నూనెలు, హానికరమైన రసాయనాలులేదా దానిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి వాడే ప్రిజర్వేటివ్స్ కలిపి ఉండవచ్చు. ఇటువంటి కల్తీలు నెయ్యి సహజమైన సువాసనను పూర్తిగా మార్చివేస్తాయి. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని సువాసనను తప్పకుండా పరిశీలించండి.

## కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే



సీ ఫుడ్ ని ఇష్టపడేవాళ్లలో చాలామంది ఇష్టపడే వంటకం పీతల ఇగురు. దీని రుచి అమోఘం,అద్భుతం. మాటల్లో వర్ణించలేని టేస్ట్ దీనిది. పీత మాంసం తియ్యని రుచి, సుగంధ ద్రవ్యాల ఘాటు, చిక్కటి గ్రేవీ ఈ వంటకాన్ని ప్రత్యేకంగా నిలబెడతాయి. అన్నం, చపాతీతో ఇది తింటే చాలా బాగుంటుంది. కోటీశ్వరులు కూడా కక్కుర్తిపడి మరీ తినే పీతల ఇగురు ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పీతల ఇగురు తయారీకి కావలసిన పదార్థాలు పీతలు - 1 కేజీ చింతపండు రసం - 1/2 కప్పు నూనె - 4-5 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి తగినంత పసుపు - 1/2 టీ స్పూన్ కారం - 2-3 టీ స్పూన్లు ఉల్లిపాయలు - 2 పెద్దవి పచ్చిమిర్చి - 3-4 కొత్తిమీర - కొద్దిగా కరివేపాకు - కొద్దిగా అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు గరం మసాలా - 1 టీ స్పూన్ టమోటాలు - 2 మీడియం సైజు ధనియాల పొడి - 2 టీ స్పూన్లు జీలకర్ర పొడి - 1 టీ స్పూన్

పీతల ఇగురు తయారీ విధానం -ముందుగా ముందుగా పీతలను శుభ్రంగా కడిగి వాటి కాళ్లు, పెంకులను వేరు చేయండి. పెద్ద పీతలైతే వాటిని రెండు లేదా మూడు ముక్కలుగా కట్ చేసుకోండి.

-తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చెయ్యాలి. నూనె వేడెక్కిన తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి,తరగిన ఉల్లిపాయలు వేసి అవి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు ఒక నిమిషం పాటు వేయించాక తరిగిన టమోటాలు వేసి మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. -ఇప్పుడు పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. మసాలాలు నూనెలో కొద్దిసేపు వేగనివ్వండి. -ఇప్పుడు అందులో శుభ్రం చేసుకున్న పీతల ముక్కలు వేసి మసాలాలు బాగా పట్టేలా కలపాలి. -ఇందులో రుచికి తగినంత ఉప్పు వేసి ఒకసారి కలపండి.

-తర్వాత చింతపండు రసం పోసి బాగా కలిపి మూత పెట్టేయాలి. 10-15 నిమిషాలు లేదా పీతలు పూర్తిగా ఉడికే వరకు మీడియం మంటమీద ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చవచ్చు. -గ్రేవీ చిక్కబడిన తర్వాత గరం మసాలా, తరిగిన కొత్తిమీర వేసి కలిపి ఒక నిమిషం ఉంచి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే పీతల ఇగురు రెడీ. -వేడి వేడి పీతల ఇగురు అన్నం, రొట్టె లేదా చపాతీతో వడ్డించండి.

ఆరోగ్య ప్రయోజనాలు పీతలు రుచికరమైనవే కాకుండా అనేక పోషక విలువలను కలిగి ఉంటాయి. పీతలు అధిక మొత్తంలో ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఇది కండరాల నిర్మాణం, మరమ్మత్తుకు చాలా అవసరం. ఒక కప్పు ఉడికించిన పీత మాంసంలో దాదాపు 24 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పీతలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సంతృప్త కొవ్వు తక్కువగా ఉండటం వల్ల ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. పీతలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి.

## ఈ బోండా ముందు మైసూర్ బోండా ఏమాత్రం పని చేయదు..

### - నోట్లో వేస్తే బ్లాస్టే,ఎలా చేసుకోవాలో తెలుసా?



ఈ ఎండాకాలంలో పిల్లలకు స్కూల్స్ లేకపోవడం వలన వారు ఎప్పుడూ ఎదో ఒక స్నాక్ తినడానికి అడుగుతూనే ఉంటారు. లేకపోతే ఏదైనా చాకోలెట్, ఐస్ క్రీం వంటివి కోరుకుంటుంటారు. ఇవి ఆరోగ్యానికి హాని చేయడంతో పాటు ఎక్కువ డబ్బు కూడా ఖర్చు చేయిస్తాయి. అందుకే తల్లిదండ్రులు వారికి స్నాక్స్ చేసి ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే ఇలాంటి సమయాల్లో రవ్వ బోండా ఒక అద్భుతమైన వంటకంగా చెప్పుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. టీ లేదా కాఫీతో కూడా ఈ బొండాను అద్దుకొని తినొచ్చు. ఈ బొండాను తయారు చేయడం కూడా చాలా సులభం. చిన్న చిన్న టిప్స్‌తో మరింత రుచికరంగా ఈ బొండాను మార్చుకోవచ్చు. ఈ స్టోరీలో ఈ రవ్వ బోండా ఎలా చేయాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది తెలుసుకుందాం రండి.

రవ్వ బొండా తయారీకి కావాల్సిన పదార్థాలు: ఉప్పు - రుచికి సరిపడా ఉప్మా రవ్వ - 2 కప్పులు మైదా - [illegible] కప్పు బేకింగ్ సోడా - [illegible] టీస్పూన్ ఉల్లిపాయలు - 2 పచ్చిమిరపకాయలు - 3 అల్లం - 1 చిన్న ముక్క కరివేపాకు - కొద్దిగా కొత్తిమీర తరుగు - 2 టీస్పూన్లు నీరు - తగినంత నూనె - వేయించడానికి బియ్యంపిండి - 2 స్పూన్లు పెరుగు - 1 కప్పు.

రవ్వ బొండా తయారీ విధానం: ఒక గిన్నెలో 2 కప్పులు ఉప్మా రవ్వ, 2 స్పూన్లు బియ్యంపిండి, [illegible] కప్పు మైదా వేసి బాగా కలపండి. ఇందులో రుచికి సరిపడా ఉప్పు కూడా చేర్చండి. ఇప్పుడు ఆ పిండిని మొత్తాన్ని బాగా కలిపి పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఈ మిశ్రమంలో ఉల్లిపాయ తరుగు, పచ్చిమిరపకాయలు, అల్లం తరుగు, కరివేపాకు, కొత్తిమీర తరుగు జోడించండి. ఆ తరువాత వాటన్నిటినీ ఓసారి బాగా కలుపుకోండి. వీటిని వల్ల రవ్వ బొండా మరింత రుచికరంగా మారుతుంది.

ఇప్పుడు ఈ మిశ్రమంలో [illegible] టీస్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపండి. ఇది బొండా బాగా ఉబ్బడానికి, పొరలు పొరలుగా రావడానికి సహాయపడుతుంది. అనంతరం ఈ మిశ్రమంలో 1 కప్పు పెరుగు, తగినంత నీరు వేసి బాగా కలిపి ఒక పేస్టు తయారుచేయండి. నీరులా కారకుండా కొంచెం గట్టిగా ఉండే విధంగా ఉండాలి. ఇప్పుడు స్టవ్‌పై ఒక గిన్నె పెట్టి, బోండాలు వేయించడానికి తగినంత నూనె వేడి చేయండి. నూనె క్రమంగా వేడి అయ్యాక, రవ్వ మిశ్రమాన్ని చిన్న బోండాలుగా బాగా చేసి, వేడి నూనెలో వేయించండి. బొండాలు బంగారు రంగులోకి మారినపుడు, వాటిని తీసుకుని ఒక పట్టికపై లేదా పేపర్ టవల్‌పై ఉంచాలి.

## సమ్మర్‌లో ఈ అట్లే తినాలి



మజ్జిగ చుక్క అట్లు తయారీకి కావలసిన పదార్థాలు -బియ్యం పిండి - 1 కప్పు -పుల్లటి మజ్జిగ - 1 1/2 కప్పులు -ఉల్లిపాయ - 1 చిన్నది -పచ్చిమిర్చి - 2-3 -అల్లం - 1/2 అంగుళం ముక్క -కొత్తిమీర - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1/2 టీస్పూన్ -ఉప్పు - రుచికి సరిపడా -నూనె లేదా నెయ్యి - అట్లు వేయించడానికి తగినంత.

మజ్జిగ చుక్క అట్లు తయారీ విధానం -ఒక పెద్ద గిన్నెలో బియ్యం పిండి వేయాలి. అందులో పుల్లటి మజ్జిగను కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలపాలి. పిండి మజ్జిగలో పూర్తిగా కలిసిపోయి దోస పిండి కంటే కొంచెం పలుచగా ఉండేలా చూసుకోవాలి. -ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, తురిమిన అల్లం, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలపాలి. -రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండిని కనీసం 15-20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇలా నానబెట్టడం వల్ల అట్లు మరింత మెత్తగా వస్తాయి. -స్టవ్ మీద ఒక నాన్-స్టిక్ పెనం లేదా సాధారణ పెనం ఉంచి వేడి చేయాలి. పెనం వేడెక్కిన తర్వాత కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి పెనం అంతా స్ప్రెడ్ చేయాలి. -ఒక గరిటెడు పిండిని తీసుకొని వేడెక్కిన పెనం మీద గుండ్రంగా పలుచగా పోయాలి. -అట్టు అంచులు కొంచెం ఎండినట్లుగా కనిపించినప్పుడు దానిపై కొద్దిగా నూనె లేదా నెయ్యి వేయాలి. -అట్టు ఒకవైపు బంగారు రంగులోకి వచ్చాక దానిని జాగ్రత్తగా తిప్పి రెండోవైపు కూడా కాల్చాలి. రెండు వైపులా బాగా కాలి బంగారు రంగులోకి వచ్చాక పెనం నుండి తీసి ప్లేట్‌లో పెట్టుకోవాలి. -ఇలాగే మిగిలిన పిండితో కూడా అట్లను వేసుకొని వేడి వేడిగా చట్నీ లేదా సాంబార్‌తో సర్వ్ చేయాలి. కొబ్బరి చట్నీ, టమాటో చట్నీ లేదా అల్లం చట్నీతో ఈ అట్లు చాలా రుచిగా ఉంటాయి.

# సినిమా న్యూస్





## మెగాస్టార్ ఖాతాలో మరో ప్రతిష్ఠాత్మక అవార్డు.. గద్దర్ అవార్డ్సులో ఎన్టీఆర్ నేషనల్ అవార్డు

తెలుగు సినీ పరిశ్రమలో కొన్ని దశాబ్ధాలుగా స్టార్ హీరోగా కొనసాగుతున్న మెగాస్టార్ చిరంజీవికి మరో ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గద్దర్ అవార్డ్స్2025లో భాగంగా ఆయనకు ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు ప్రదానం చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. భారతీయ సినీ రంగానికి ఆయన అందించిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఈ గౌరవాన్ని ప్రకటించడం సినీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

ఎంతోమంది హీరోలకు స్ఫూర్తి తెలుగు సినిమాను తర్వాతి స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయడంలో మెగాస్టార్ చిరంజీవి చేసిన కృషి అపారమని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. 1970ల చివరలో సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన, కేవలం నటుడిగానే కాకుండా డ్యాన్సర్, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా కూడా తనదైన ముద్ర వేశారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, తన టాలెంట్ తో అగ్రస్థానానికి చేరుకున్న చిరంజీవి చాలా మందికి ఇన్స్పిరేషన్. ఎంతోమంది యంగ్ హీరోలకు ఆయన ఇన్స్పిరేషన్. చిరంజీవిని చూసి ఇండస్ట్రీలోకి వచ్చిన వాళ్లు 24 క్రాఫ్ట్సులోనూ ఉన్నారంటే అతిశయోక్తి లేదు. పలు సేవలతో అపార అభిమానాన్ని సంపాదించుకున్న చిరంజీవి తన కెరీర్‌లో యాక్షన్, కామెడీ, ఎమోషన్స్, సోషల్ మెసేజ్ లాంటి అన్ని కోణాల్లోనూ విభిన్నమైన పాత్రలను పోషిస్తూ చిరంజీవి ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ముఖ్యంగా ఆయన నటించిన ఖైదీ, జగదేకవీరుడు అతిలోక సుందరి, ఇంద్ర, ఠాగూర్ లాంటి సినిమాలు తెలుగు సినిమా చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయి. ఈ సినిమాలు మాత్రమే కాకుండా ఆయన నటించిన అన్ని సినిమాల్లోని స్టైల్, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను దశాబ్దాలుగా ఆకట్టుకుంటూనే ఉన్నాయి. అయితే కేవలం సినిమాల వరకే పరిమితం కాకుండా సామాజిక సేవలోనూ చిరంజీవి తన ప్రత్యేకతను చాటుకున్నారు. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, కంటి దానం లాంటి సేవా కార్యక్రమాలను చేపట్టి వేలాది మందికి సహాయం అందించారు. ఈ సేవల వల్ల ఆయనకు ప్రజల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్నారు. చిరూ ఖాతాలో ఎన్నో అవార్డులు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టడం వెనుక ఉద్దేశం ప్రజా గాయకుడు గద్దర్ ఆత్మస్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ కళాకారులను ప్రోత్సహించడం. అదే సందర్భంలో ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డును మెగాస్టార్ చిరంజీవికి ప్రకటించడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలుగు సినీ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన నటుడిగా ఆయనకు ఈ గౌరవం రావడం సముచితమని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అవార్డును చిరంజీవికి ప్రకటించినప్పటి నుంచి సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న చిరంజీవి కళా ప్రయాణానికి ఇది మరొక గొప్ప గుర్తింపుగా నిలిచింది. భవిష్యత్ తరాల నటులకు మార్గదర్శిగా నిలిచేలా ఆయన ప్రయాణం కొనసాగుతుందనే నమ్మకాన్ని సినీ అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చిరంజీవి కెరీర్లో ఎన్నో అవార్డులను అందుకోగా, ఇప్పుడు ఆయన ఖాతాలో మరో అవార్డు చేరింది. మొత్తానికి ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు మెగాస్టార్ చిరంజీవికి దక్కడం తెలుగు సినిమా గర్వించదగ్గ ఘట్టంగా నిలిచింది.

## హీరోయిన్లు మాట్లాడితే ఎందుకు వివాదం చేస్తారు? వర్కింగ్ అవర్స్ పై యామీ గౌతమ్



సినీ పరిశ్రమలో హీరోయిన్ల వర్కింగ్ అవర్స్ అంశం మరోసారి చర్చకు వస్తోంది. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని మరోసారి తెర ముందుకు తెచ్చాయి. సినిమా షూటింగ్‌లలో వర్కింగ్ అవర్స్ గురించి మహిళా నటులు మాట్లాడితే అదెందుకు వివాదంగా మారుతుందో అర్థం కావడం లేదని ఆమె పేర్కొన్నారు. నిర్మాతలు, దర్శకులు, నటుల మధ్య పరస్పర అవగాహనతోనే పని గంటలు నిర్ణయించబడతాయని, ఒక నటి తన అవసరాల గురించి చెప్పడం సహజమేనని ఆమె స్పష్టం చేశారు. సీరియల్ నటి నుంచి సినీ నటి గా మారిన యామీ హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన యామీ గౌతమ్ తన సినీ కెరీర్ ను హిందీ టీవీ సీరియల్స్ తో స్టార్ట్ చేశారు. తర్వాత కన్నడ సినిమా ఉల్లాస ఉత్సాహ ద్వారా సినిమాల్లోకి అడుగుపెట్టిన ఆమె, నువ్విలా మూవీతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత కొరియర్ బాయ్ కళ్యాణ్ లాంటి సినిమాల్లో నటించి సౌత్ లో కూడా గుర్తింపు పొందారు. అయితే ఆమెకు అసలైన బ్రేక్ బాలీవుడ్‌లోనే వచ్చింది. విక్కీ డోనర్ మూవీ సక్సెస్ తో బాలీవుడ్ లో ఆమెకు మంచి అవకాశాలు దక్కాయి. ఆ తర్వాత బద్లాపూర్, కాబిల్ లాంటి సినిమాలతో నటిగా తన సత్తా చాటారు. ముఖ్యంగా ఉరి సినిమా ఆమె కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచింది. పలు సినిమాలతో నటిగా మంచి గుర్తింపు ఇటీవల కాలంలో యామీ గౌతమ్ విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎ థర్స్‌డే, చోర్ నికల్ కే భాగా, ఆర్టికల్ 370 లాంటి సినిమాల్లో ఆమె పోషించిన పాత్రలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. అయితే ఆమె తాజా వ్యాఖ్యలు మాత్రం నటీమణుల పని పరిస్థితులపై పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. రీసెంట్ గా బాలీవుడ్‌లో వర్కింగ్ అవర్స్ అంశం ఎంత పెద్ద టాపిక్ గా మారిందో తెలిసిందే. పని వేళల విషయంలో దీపికా పదుకొణె చేసిన స్ట్రిక్ట్ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారగా, వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె పలు సినిమాలను కూడా వదులుకున్న సంగతి తెలిసిందే. వర్కింగ్ అవర్స్ విషయంపై యామీ రోజుకు లిమిటెడ్ వర్క్ అవర్స్ తోనే పని చేస్తానని దీపికా చెప్పడంతో కొందరు విమర్శలు చేయగా, మరికొందరు మాత్రం హీరోయిన్ల ఆరోగ్యం, వ్యక్తిగత సమతుల్యత కోసం ఇలాంటి డిస్కషన్స్ అవసరమేనని అభిప్రాయపడ్డారు. మూవీ షూటింగ్స్ కొన్ని సార్లు 12 నుంచి 16 గంటల వరకు కూడా కొనసాగుతుంటాయి. ఈ నేపథ్యంలో వర్కింగ్ అవర్స్ పై క్లారిటీ కోరడం సహజమేనని కొందరు భావిస్తున్నారు. ఇప్పుడు యామీ గౌతమ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఒక మహిళా నటి తన అవసరాల గురించి మాట్లాడితే దాన్ని పెద్ద సమస్యగా ఎందుకు చూపిస్తారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. సినిమా రంగంలో ప్రతి ప్రాజెక్ట్‌కు వేర్వేరు పరిస్థితులు ఉంటాయని, పని సమయాలు కూడా అందరి అంగీకారంతోనే నిర్ణయించబడతాయని చెప్పారు.

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్2025 విజేతలు వీరే..!



ప్రజాగాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన గద్దర్ ఫిలిం అవార్డ్స్ కు సంబంధించిన 2025 సంవత్సరపు విజేతల జాబితా అధికారికంగా ప్రకటించబడింది. జ్యూరీ సభ్యులు రెడీ చేసిన లిస్ట్ ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందజేయగా, ఈ సమావేశంలో నిర్మాత దిల్ రాజు, నటుడు తనికెళ్ల భరణి, రోజా రమణి, సంగీత దర్శకుడు మణిశర్మ, నటి ప్రగతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జ్యూరీ అవార్డు గ్రహీతల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ సినీ పరిశ్రమకు విశేష సేవలు అందించిన మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ నేషనల్ అవార్డును ప్రకటించగా, విలక్షణ నటి జయసుధకు అక్కినేని నాగేశ్వరరావు అవార్డు దక్కింది. పైడి జయరాజ్ అవార్డు కమల్ హాసన్‌కు, సినారే అవార్డు సుద్దాల అశోక్ తేజకు, నాగిరెడ్డి చక్రపాణి అవార్డు అశ్వినీదత్‌కు, రఘుపతి వెంకయ్య అవార్డు రమేష్ ప్రసాద్ కు, కాంతారావు అవార్డు ఆర్. నారాయణ మూర్తికి ప్రకటించారు.

ఈ ఇయర్ మొత్తం 17 విభాగాల్లో గద్దర్ ఫిలిం అవార్డులను అందజేస్తున్నట్లు జ్యూరీ వెల్లడించగా, కొత్తగా సామాజిక సందేశాత్మక చిత్రాలకు ప్రత్యేక పురస్కారాలతో పాటు డాక్టర్ సినారే, ఏఎన్ఆర్ పేర్లతో అవార్డులను కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2025 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 మధ్య రిలీజైన సినిమాలను నామినేషన్లకు ఎంపిక చేశారు. గద్దర్ ఫిల్మ్ 2025 అవార్డు విజేతల లిస్ట్: ఉత్తమ నటుడు- నాగ చైతన్య (తండేల్) ఉత్తమ నటి- రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్) ఉత్తమ చిత్రం- రాజు వెడ్స్ రాంబాయి ఉత్తమ ద్వితీయ చిత్రం- దండోరా ఉత్తమ తృతీయ చిత్రం- ది ప్రీ వెడ్డింగ్ షో నేషనల్ ఇంటిగ్రిటీ సినిమా- తండేల్ ఉత్తమ పర్యావరణ చిత్రం- ఇగ్వా ఉత్తమ డెబ్యూ ఫీచర్ ఫిల్మ్- లిటిల్ హార్ట్స్ ఉత్తమ వినోదాత్మక చిత్రం- సంక్రాంతికి వస్తున్నాం ఉత్తమ సోషల్ మెసేజ్ చిత్రం- కోర్టు ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ మూవీ- మిరాయ్ ఉత్తమ బాలల చిత్రం- అనగనగనా ఉత్తమ దర్శకుడు- సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి) ఉత్తమ డెబ్యూ దర్శకుడు- సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్) ఉత్తమ సహాయ నటుడు- శివాజీ ఉత్తమ సహాయ నటి- భూమిక ఉత్తమ సంగీత దర్శకుడు- మార్క్ కె రాబిన్ (దండోరా) ఉత్తమ నేపథ్య గాయకుడు- అనురాగ్ కులకర్ణి(రాజు వెడ్స్ రాంబాయి) ఉత్తమ నేపథ్య గాయని- సాహితి చాగంటి (కన్నప్ప) ఉత్తమ హాస్యనటుడు- కృష్ణ తేజ (జిగ్రీస్) ఉత్తమ బాలనటుడు- రోహన్ రాయ్ (ప్రీ వెడ్డింగ్ షో) ఉత్తమ కథా రచయిత- గుణశేఖర్ (యుఫోరియా) ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్- అనిల్ రావిపూడి ఉత్తమ గేయ రచయిత- నందకిశోర్ (కుబేర) ఉత్తమ సినిమాటోగ్రాఫర్- కార్తిక్ ఘట్టమనేని (మిరాయ్) ఉత్తమ ఎడిటర్- శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్) ఉత్తమ ఆడియోగ్రాఫర్- ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కిందపురి) ఉత్తమ కొరియోగ్రాఫర్- గిర గిర గిర (ఛాంపియన్) ఉత్తమ ఆర్ట్ డైరక్టర్- తోట తరణి (ఛాంపియన్) ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్- చంద్రకాంత్ (ఛాంపియన్) ఉత్తమ స్పెషల్ జ్యూరీ ఫిల్మ్- 23 ఉత్తమ నటుడు స్పెషల్ జ్యూరీ- చైతూ జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి) ఉత్తమ నటి స్పెషల్ జ్యూరీ- అనంతిక (8 వసంతాలు) స్పెషల్ జ్యూరీ హీరో- రోషన్ (ఛాంపియన్)

## అల్లు శిరీష్ పెళ్లి.. తమ్ముడికి అన్నయ్య కానుక!

అల్లు శిరీష్ - నైనిక రెడ్డిల వివాహ వేడుకకు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. తన తమ్ముడు శిరీష్ పెళ్లి కానుకగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఒక ఖరీదైన లగ్జరీ కార్‌ను బహుమతిగా ఇచ్చారనే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. అన్నదమ్ముల మధ్య ఉన్న గాఢమైన అనుబంధానికి ఈ కానుక ఒక నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా అల్లు అర్జున్ ఇంటి వద్ద ఒక ఖరీదైన బ్లాక్ కలర్ లగ్జరీ కార్‌ను షోరూమ్ ప్రతినిధులు కంటైనర్ నుండి దించుతున్న వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన వారంతా ఇది కచ్చితంగా తమ్ముడు శిరీష్ కోసమే తెప్పించిన కానుక అని భావిస్తున్నారు. అయితే అది అల్లు అర్జున్ తన సొంత గ్యారేజీ కోసం తెప్పించుకున్న కొత్త కారా? లేక నిజంగానే శిరీష్‌కు పెళ్లి కానుకగా ఇచ్చేందుకే తెప్పించారా? అనే సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. ఈ విషయంపై బన్నీ నుండి స్పష్టత వస్తుందేమోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు తరలివచ్చిన అతిథులు కూడా నూతన దంపతులకు పలు విలువైన కానుకలను అందజేసినట్లు సమాచారం. అల్లు - మెగా కుటుంబాలతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా సినీ పరిశ్రమలోని ప్రముఖ హీరోలు, దర్శకులు, నిర్మాతలు తమ స్థాయికి తగ్గట్లుగా అరుదైన బహుమతులను పంపినట్లు తెలుస్తోంది. కేవలం వస్తువులే కాకుండా.. కుటుంబ సభ్యుల ఆశీర్వచనాలు ఈ వేడుకలో అత్యంత విలువైన కానుకలుగా నిలిచాయి. టాలీవుడ్‌లో ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా ఉన్న అల్లు శిరీష్ ఒక ఇంటివాడు కావడం.. అది కూడా తన అన్న అల్లు అర్జున్ పర్యవేక్షణలో ఇంత ఘనంగా జరగడం చర్చనీయాంశమైంది. ఈ లగ్జరీ కార్ గిఫ్ట్ వార్త నిజమైతే.. అది కచ్చితంగా శిరీష్ పెళ్లిలో హైలైట్‌గా నిలుస్తుందనడంలో సందేహం లేదు. మెగా-అల్లు అభిమానులు ఈ కొత్త కార్ వీడియోను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అల్లు శిరీష్ - నైనిక రెడ్డిల వైభవ వివాహం: అల్లు శిరీష్ - నైనిక రెడ్డిల వివాహం 6 మార్చి 2026న హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగింది.



# శాంతియుత వాతావరణమే శ్రీరామరక్ష

మొదటిపేజీ తరువాయి

కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. 'రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు



మొదటిపేజీ తరువాయి

కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. కేటాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మహిళా పోలీసుల ప్రతిభ

మొదటిపేజీ తరువాయి

'మిస్ వరల్డ్' పోటీల బందోబస్తు విధుల్లో మహిళా పోలీసులు ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరును పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా కొనియాడారు. క్లిష్టమైన పరిస్థితుల్లో వారు చూపిన అంకితభావాన్ని గుర్తిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉన్నతాధికారుల నుంచి అందుతున్న ఈ గుర్తింపు, ఇతర మహిళా సిబ్బందికి స్ఫూర్తినిస్తోంది. విధి నిర్వహణలో మహిళా పోలీసులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ప్రాణదాతలుగానూ నిలుస్తున్నారు. పరిగి నుంచి విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ముగ్గురు ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లు దీపశ్రీ, వనజ, పద్మలు ప్రమాద స్థలిలో చూపిన చొరవ అభినందనీయం. ప్రమాదానికి గురైన బస్సు వెనుక ప్రయాణిస్తున్న వీరు, ఘటన జరిగిన ఐదు నిమిషాల్లోనే అక్కడికి చేరుకున్నారు. క్షణమాత్రం ఆలస్యం చేయకుండా, మరో ఏడుగురు కానిస్టేబుళ్లతో కలిసి మొత్తం 11 మంది క్షతగాత్రులకు సీపీఆర్ నిర్వహించి, వారి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.

# హోలీ రంగుల తయారీ కర్మాగారంలో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

అసలేం జరిగిందో అర్థం కాక కార్మికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం కర్మాగారానికి బయటి నుంచి లాక్ వేసి ఉండటంతో కార్మికులు అక్కడి నుంచి బయటపడలేక ఇబ్బంది పడ్డారట. కొందరు ఫ్యాక్టరీలోనే చిక్కుకుపోయినట్టు తెలిసింది. ఇక ప్రమాద సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది క్షతగాత్రులను రక్షించారు. వారిని సమీపంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.







# మహిళల రక్షణ సమాజం బాధ్యత

మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాలను అప్పగించిన మావోలు





మొదటిపేజీ తరువాయి

తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో రైఫిళ్లు ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది.తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

# విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

### - అలా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వండి - కోర్టును కోరిన విజయ్ భార్య సంగీత

### - తన వ్యక్తిగత జీవిత చికాకులపై స్పందించిన విజయం - కార్యకర్తలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాని సూచన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

చెన్నై,మార్చి7:తమిళ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ పిటిషన్ వేసిన ఆయన భార్య సంగీత తాజాగా మరో పిటిషన్ వేశారు. నివాస హక్కులు కోరుతూ ఈ పిటిషన్ వేశారు. వివాహం తర్వాత తాము కలిసి నీలాంగరైలో నివసించిన వైవాహిక గృహంలో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ చెంగల్పట్టులోని జిల్లా కోర్టును ఆమె ఆశ్రయించారు. దీనిపై తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. విజయ్ నుంచి విడాకులు కోరడంతో ఇంట్లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వడంలేదని కోర్టుకు సంగీత తెలిపారు. తాను లండన్‌కు చెందిన వ్యక్తిని కావడంతో మరెక్కడా ఉండేందుకు అనుమతి లేదన్నారు. తనకు విజయ్ ఇంట్లో ఉండే హక్కు ఉందని కోర్టుకు వివరించారు. విడాకుల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ నీలాంగరై ఇంట్లో ఉండేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సంగీత ఇటీవల 28 ఏళ్ల తమ వైవాహిక జీవితానికి ఉద్వాసన పలుకుతూ వివిధ కారణాల రీత్యా విడాకులు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. విజయ్‌కు వివాహేతర సంబంధం ఉందని, అది తనకు తన పిల్లలకు అవమానంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 20న ఈ కేసు విచారణకు రానుంది. యూకేకు చెందిన సంగీత లండన్‌లో చదువుకున్నారు. 1999 ఆగస్టు 25న విజయ్‌ను వివాహమాడారు. వీరికి సంజయ్ అనే కుమారుడు, దివ్య అనే కుమార్తె ఉన్నారు. తనపై ముసురుకున్న వివాదాలపై సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎట్టకేలకు స్పందించారు. ఆ సమస్యల కారణంగా అభిమానులు, ప్రజలు ఇబ్బంది పడుతుంటే బాధగా ఉందని వ్యాఖ్యానించారు. టీవీకే ఆధ్వర్యంలో చెన్నై సమీపంలోని చెంగల్పట్టు వద్ద నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో విజయ్ పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత వివాదాల గురించి తాను చూసుకుంటానని, పార్టీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మహిళలకు ప్రత్యేక వరాలు ప్రకటిస్తూ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇటీవల నాకు ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందుల గురించి మీరు ఆలోచించాల్సిన పనిలేదు. వాటిపై మీరు పోరాటం చేసి వాళ్లను బాధించాల్సిన అవసరం అంతకన్నా లేదు. అవన్నీ నేను చూసుకుంటాను. మీరు చేయాల్సిందల్లా ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే. నా వ్యక్తిగత విషయాలను ఎలా పరిష్కరించుకోవాలో నాకు బాగా తెలుసు. ఇవన్నీ మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే నాకు బాధగా ఉంది. వాటి సంగతి తర్వాత చూస్తా అని మహిళా దినోత్సవ కార్యక్రమంలో విజయ్ అన్నారు.

# మహిళల హాకీకి మహత్తర ఏర్పాట్లు

### - అంతర్జాతీయ టోర్నీలకు కేరాఫ్ గా హైదరాబాద్

### - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి7:మన జాతీయ క్రీడ అయిన హాకీ కి పునర్వైభవం తెచ్చేందుకు, హాకీ లో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు వరల్డ్ మహిళల హాకీ క్వాలి÷రైగ్ మ్యాచ్ లను గచ్చిబౌలిలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళల హాకీ క్వాలి÷యింగ్ టోర్నమెంట్ సందర్భంగా ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలో పాల్గొంటున్న ఎనిమిది జట్ల కెప్టెన్లతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన జాతీయ క్రీడ హాకీ కి పునర్ వైభవం తీసుకురావడానికి క్రీడల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విధంగా స్ఫూర్తి కలిగించడానికి అంతర్జాతీయ మహిళా హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోని బాలాదేవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ సహకారంతో గచ్చిబౌలి హాకీ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ టోర్నమెంట్ కు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయగలిగామని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ దాదాపు రెండు నెలల నుంచి చేసిన కృషి ఫలితంగా గచ్చిబౌలిలో ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ను నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో మాట్లాడిన 8 జట్ల కెప్టెన్లు తెలంగాణ క్రీడా శాఖ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఆతిథ్యం ఆదరణ పట్ల ధన్యవాదాలు తెలియజేశారు.

# నగరంలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్

### - ముఠాను పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,మార్చి7 : నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని లాలాపేటపరిధిలో నిర్వహిస్తున్న ఒక గోడౌన్ పై టాస్క్ ఫోర్స్ సికింద్రాబాద్ జోన్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా మెరుపుదాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందానికి అందిన ముందస్తు సమాచారంతో లాలాగూడ(ఒఙ్గీ÷జీణబీటజీ) పోలీసులతో కలిసి లాలాపేటలోని 'జానీ అల్లం వెల్లుల్లి పేస్ట్' గోడౌన్ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అత్యంత అపరిశుభ్రమైన వాతావారణంలో ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అల్లం, వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉండాలని, రంగు మారకుండా ఉండటానికి నిందితులు ఎసిటిన్ యాసిడ్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు తేలింది. ఈ సోదాల్లో దాదాపు 1,915 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 30 కిలోల ఎసిటిక్ యాసిడ్, పేస్టు తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర ముడి సరకులు, ప్యాకింగ్ మెటీరియల్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు నీలా వెంకటేశ్వర్లుతోపాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం నలుగురు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం లాలాగూడ పోలీసులు తీసుకెళ్లారు. నకిలీ బ్రాండ్ లేబుల్స్ తో ప్యాకింగ్ చేసి నగరాల్లోని పలు కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు

### - గృహప్రవేశాన్ని ప్రారంభించిన మహ్మద్ షబ్బీర్ అలీ

కామారెడ్డి,మార్చి7 :కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్కనూర్ లక్ష్మి, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు , వస్త్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించి, లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయి అధికారంలోకి రాగానే ఇళ్లను నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

